


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 24 డిసెంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 278 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మాణిక్ రావ్ ఠాక్రేపై వేటు..

తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా దీపా దాస్ మున్షీ




# మళ్లీ కరోనా కలవరం..!

## నెలలో ప్రపంచవ్యాప్తంగా 52శాతం పెరిగిన కేసులు..!


**హైదరాబాద్, డిసెంబర్ 23 (అక్షరం న్యూస్)** మొన్నటి వరకు ఉపశమనం కల్పించిన కరోనా మహమ్మారి మళ్లీ ప్రపంచాన్ని కలవరపెడుతున్నది. కేసుల సంఖ్య భారీగా విపరీతంగా పెరుగుతున్నది. దీంతో సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గత నెల రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా 8.50లక్షల కొత్త కేసులు నమోదయ్యాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. మహమ్మారి కారణంగా 3వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. డిసెంబర్ 17 వరకు ప్రపంచవ్యాప్తంగా మొత్తం కరోనా సోకిన వారి సంఖ్య 77కోట్లు దాటగా.. వైరస్ కారణంగా 70లక్షల మంది మరణించినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా 1.18లక్షల మంది రోగులు ఆసుపత్రుల్లో చేరారు.

ఇందులో 1600 మందికిపైగా రోగుల పరిస్థితి విషమంగా ఉందని, వారిని

మిగతా 2లో..



# తెలంగాణలో కొత్తగా 12 మందికి కరోనా



**హైదరాబాద్, డిసెంబర్ 23 (అక్షరం న్యూస్)** తెలంగాణలో కొత్తగా 12 మందికి కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో మొత్తం కేసుల సంఖ్య 8,44,540కు చేరింది. తాజాగా ఒకరు కరోనా నుంచి కోలుకోగా కోలుకున్న వారి సంఖ్య మొత్తం 8,40,391కి పెరిగింది. ప్రస్తుతం 38 మంది చికిత్స పొందుతున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ బులిటెన్‌లో పేర్కొంది. కొత్తగా 1,322 కొవిడ్ టెస్టులు చేసినట్లు పేర్కొంది. 30 మంది రిపోర్టులు రావాల్సి ఉందని చెప్పింది. రాష్ట్రంలో రికవరీ రేటు 99.51శాతంగా ఉందని, మరణాల రేటు 0.49శాతం ఉన్నట్లు వివరించింది.

## క్యాబ్, ఆటో డ్రైవర్లు, ఫుడ్ డెలివరీ బాయ్స్‌కు రూ.5లక్షల

# యాక్సిడెంటల్ పాలసీ

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 23 (అక్షరం న్యూస్)** క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్ డెలవరీ బాయ్ లు, ఆటో డ్రైవర్ల కోసం రూ.5 లక్షల యాక్సిడెంటల్ పాలసీ తీసుకురావడంతోపాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. నాలుగు కిందట స్విగ్గి డెలివరీ బాయ్ కుక్క తరిమితే భవనంపై నుంచి పడి మృతి చెందిన ఘటనలో మృతుడి కుటుంబం వివరాలు సేకరించి సీఎం సహాయనిధి నుంచి ఆ కుటుంబానికి రూ.2 లక్షలు అందించాలని అధికారులకు సీఎం ఆదేశించారు. క్యాబ్ డ్రైవర్ల కోసం ఓలా మాదిరిగా టీ హబ్ ద్వారా ప్రత్యేకంగా యాప్‌ను అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.

శనివారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్ డెలివరీ బాయ్స్, ఆటో డ్రైవర్ల సమస్యలను తెలుసుకునేందుకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు

మిగతా 2లో..



# పీవీకి భారతరత్న ఇవ్వాలి

## బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, డిసెంబర్ 23 (అక్షరం న్యూస్)** తెలంగాణ ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని పీవీ నరసింహరావు వర్ధంతి సందర్భంగా.. పీవీ ఘాట్ వద్ద బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలుగు వారికి, తెలంగాణ వారికి, భారతదేశానికి వన్నె తెచ్చిన నేత పీవీ నర్సింహ రావు అని కొనియాడారు. పీవీ నరసింహారావు ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్?తో కలిసి అప్పుల్లో కూరుకుపోయిన దేశాన్ని గాడిన పెట్టి తన వంతు సేవ దేశానికి అందించారు. పీవీ ఆదర్శాలకు అనుగుణంగా పనిచేయాలి. ఢిల్లీలో పీవీ ఘాట్ నిర్మించాలి.

మిగతా 2లో..



## నారాయణుడి నామఃస్మరణలతో

# మార్మోగిన ఆలయాలు

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు..



• 2లో

# మూడు రోజుల్లో తీపివార్త వింటారు

**ఖమ్మం, డిసెంబర్ 23 (అక్షరం న్యూస్)** మూడు రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు తీపి వార్త వింటారని రెవెన్యూశాఖ గృహనిర్మాణ, సమాచారా శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం నాడు ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండలంలోని పాలేరులో ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ విందు, దుస్తులు, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ఎన్ని శక్తులు ఎదురైన, ఎన్ని కుట్రలు పన్నినా మీ అందరి దీవెనలతో గెలిచాను.

మిగతా 2లో..



# ఏసీబీ డీజీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్




• 2లో

## రాష్ట్ర ఎన్నికల కమిషన్

# కీలక నిర్ణయం..

**హైదరాబాద్, డిసెంబర్ 23 (అక్షరం న్యూస్)** ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, తప్పొప్పుల సవరణ, చిరునామాల మార్పు తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులు ఈ సందర్భంగా స్వీకరించనున్నారు. 2024 జనవరి ఒకటవ తేదీలోగా 18 సంవత్సరాలు నిండినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. జనవరి ఆరున

మిగతా 2లో..



# హిజాబ్‌పై నిషేధాన్ని తొలగిస్తాం

## కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య





• 2లో

## నారాయణుడి నామఃస్మరణలతో
# మార్మోగిన ఆలయాలు

హైదరాబాద్, డిసెంబర్ 23 (అక్షరం న్యూస్)

వైకుంఠ ఏకాదశి సందర్భంగా రాష్ట్రంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తిని దర్శించుకునేందుకు శనివారం తెల్లవారుజాము నుంచి భక్తులు ఆలయాల దగ్గర బారులు తీరారు. యాదగురిగుట్టలో ఉదయం 6.42 గంటలకు ఉత్తర రాజ గోపురం చెంత నరసింహుడు మహావిష్ణువు రూపంలో దర్శనమిచ్చారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కుటుంబసభ్యులతో నరసింహస్వామిని దర్శించుకున్నారు. భద్రాచలంలోనూ అధ్యయనోత్సవాల్లో భాగంగా వైకుంఠ ఏకాదశి వేడుకలను నిర్వహించారు. వైకుంఠ ద్వారం గుండా దర్శనమిస్తున్న స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు.

వైకుంఠ ఏకాదశి సందర్భంగా ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో తెల్లవారుజామున 2.30 గంటల నుంచే స్వామివారి మూల విరాట్లకు మహా క్షీరాభిషేకం నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తున్నారు. సంగారెడ్డి వైకుంఠపురంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా నిర్వహించిన పల్లకి సేవలో మంత్రి దామోదర రాజనర్సింహ దంపతులు పాల్గొన్నారు. సిద్దిపేటలో ఎమ్మెల్యే హరీశ్‌రావు వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. సిరిసిల్లలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్తర ద్వారం గుండా గరుడవాహనంపై స్వామి వారు భక్తులకు దర్శనమిస్తున్నారు.

## మూడు రోజుల్లో
# తీపివార్త వింటారు

ఎన్నికల సమయంలో చాలా గ్రామాల్లో ఇచ్చిన వాగ్దానాలు త్వరలోనే పూర్తి చేస్తానని.. రైతులు ధరణితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తనను నమ్ముకున్న ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటానని చెప్పారు. ప్రతి ఇంటికి ఆరు గ్యారెంటీలు తీసుకొని వెళ్లారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను నెరవేర్చుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మంత్రుల ఆధ్వర్యంలో ప్రతి గ్యారెంటీ అమలు చేస్తామని తెలిపారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పుల పాలు చేసింది

గతంలో కొంతమందిపై పలు కేసులు పెట్టారని వాటన్నింటినీ పరిష్కరిస్తానని చెప్పారు. ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరు కోట్ల డెబ్బై ఒక్క లక్షల కోట్ల అప్పులు చేసిందని మండిపడ్డారు. ఇరవై నాలుగు గంటల కరెంట్ ఇస్తున్నామని చెప్పిన గత ప్రభుత్వం రూ.81 వేల కోట్ల అప్పులు చేసి తెలంగాణను అప్పుల పాలు చేసిందన్నారు. ఎన్ని అప్పులు మన నెత్తిన పెట్టిన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు. గతంలో ఆగి పోయిన పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఏ ఒక్క అధికారికి డబ్బులు తీసుకుని పోస్టింగ్‌లు ఇవ్వమని చెప్పారు. ప్రజల నుంచి అధికారులు ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పని చేయాలని ఆదేశించారు. తనను నమ్ముకున్న ఏ కార్యకర్తకు అన్యాయం జరిగినా చూస్తూ ఊరుకోనని అన్నారు. ప్రజలు కోరుకునే ఇందిరమ్మ రాజ్యం కోసం అధికారులు కలిసి పనిచేయాలని సూచించారు. ఎన్నికల వరకే రాజకీయాలు, తాము కానీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కానీ కక్ష పూరిత చర్యలకు పాల్పడేదిలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## క్యాబ్, ఆటో డ్రైవర్లు, ఫుడ్ డెలివరీ బాయ్స్‌కు రూ.5లక్షల
# యాక్సిడెంటల్ పాలసీ

లేవనెత్తిన అంశాలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. సామాజిక రక్షణ కల్పించడంలో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందన్నారు. అసంఘటిత కార్మికుల ఉపాధి, సామాజిక భద్రతకు చర్యలు తీసుకుంటామన్నారు. రాహుల్ మాట ఇచ్చారని, ఆ క్రమంలో విధాన నిర్ణయం తీసుకుంటామన్నారు. రాజస్థాన్‌లో చేసిన చట్టాన్ని అధ్యయనం చేసి వచ్చే బడ్జెట్ సమావేశాల్లో సమర్థవంతమైన చట్టాన్ని ప్రవేశపెడతామని హామీ ఇచ్చారు.సంస్థలు కూడా కేవలం లాభాపేక్ష మాత్రమే చూడకుండా.. కార్మికులు, ఉద్యోగుల సంక్షేమంపై దృష్టి పెట్టాలన్నారు. గివ్ అండ్ టేక్ పాలసీని పాటించని ఎంత పెద్ద సంస్థలపైనైనా చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్కడ దరఖాస్తులు వివరాలు అందించాలని క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్ డెలవరీ బాయ్స్‌కు, ఆటో సీఎం రేవంత్ సూచించారు. డిజిటల్, మాన్యువల్ ఏ రూపంలోనైనా దరఖాస్తులు ఇవ్వొచ్చన్నారు. ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను అన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఇతర నేతలు పాల్గొన్నారు.

# మళ్లీ కరోనా కలవరం..!

ఐసీయూలో చేర్చాల్సి వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా కరోనా ఇన్ఫెక్షన్ కారణంగా ఆసుపత్రుల్లో చేరిన రోగుల సంఖ్య 23 శాతం పెరిగిందని, ఐసీయూలో చేరిన రోగుల సంఖ్య 51 శాతం పెరిగిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఇటీవల వెలుగు చూసిన ఒమిక్రాన్ సబ్‌వేరియంట్ జేఎన్.1 కేసులు సైతం వేగంగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం వేరియంట్‌తో పెద్దగా ప్రమాదం ఏమీ లేకపోయినప్పటికీ చలి పెరుగుతున్న కొద్ది పలు దేశాల్లో శ్వాసకోశ వ్యాధుల ప్రమాదం సైతం పెరుగుతున్నట్లు నిపుణులు భావిస్తున్నారు.

కొవిడ్ కొత్త వేరియంట్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ పర్యవేక్షిస్తున్నట్లు చెప్పింది. ప్రస్తుతం ఉన్న వ్యాక్సిన్లతో దీన్ని ఎదుర్కోవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం కరోనాతో పాటు శ్వాసకోశ వ్యాధులు, ఇన్‌ఫ్లుఎంజా, ఆర్ఎస్‌వీ , న్యుమోనియా తదితర వ్యాధులు సైతం భారీగా విస్తరిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రజలు బహిరంగ ప్రదేశాలకు వెళ్లే సమయంలో మాస్కులు ధరించడంతో పాటు భౌతిక దూరం పాటించేందుకు ప్రయత్నించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# మాణిక్ రావ్ ఠాక్రేపై వేటు..

హైదరాబాద్, డిసెంబర్ 23 (అక్షరం న్యూస్)

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్‌ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మార్చేసింది. ప్రస్తుతం ఇన్‌చార్జ్‌గా ఉన్న మాణిక్ రావ్ ఠాక్రేను తప్పిస్తూ శనివారం ఏఐసీసీ నిర్ణయం తీసుకున్నది. పశ్చిమ బెంగాల్ సీనియర్ నేత దీపాదాస్ మున్షీని నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. పశ్చిమ బెంగాల్ సీనియర్ నేత ప్రియరంజన్ దాస్ మున్షీ సతీమణే దీపాదాస్ మున్షీ. కాగా, ఇప్పటి వరకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్‌గా వ్యవహరిస్తూ వచ్చిన మాణిక్ రావు ఠాక్రేను గోవా-డయ్యూ డామన్ వ్యవహారాల ఇన్ చార్జ్‌గా నియమించినట్లు వార్తలొచ్చాయి.

అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందు మహారాష్ట్ర మాజీ పీసీసీ అధ్యక్షుడు మాణిక్ రావ్ ఠాక్రేను తెలంగాణ ఇన్‌చార్జ్‌గా ఏఐసీసీ నియమించింది. ఠాక్రేకు ముందు ఇన్‌చార్జ్‌గా పని చేసిన మాణిక్ రావ్ ఠాకూర్.. అప్పటి పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని సీనియర్లు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఇక ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్ చార్జ్‌గా మాణిక్ రావ్ ఠాకూర్ ను నియమించినట్లు తెలుస్తున్నది.

## 27న హైదరాబాద్‌కు ఉప రాష్ట్రపతి..
### ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఆదేశం



హైదరాబాద్, డిసెంబర్ 23 (అక్షరం న్యూస్)

ఈ నెల 27న హైదరాబాద్‌కు భారత ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధంఖర్ రానున్నారు. ఈ మేరకు ఆయన పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం పర్యటన ఏర్పాట్లపై సీఎస్ శాంతికుమారి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఉప రాష్ట్రపతి రాష్ట్రంలో తొలి పర్యటన కావడంతో పోలీసు బందోబస్తుతో పాటు పోలీస్ బ్యాండ్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పర్యటన సందర్భంగా పటిష్టమైన భద్రత కలపించాలని ఆదేశించారు. ఆరోగ్యశాఖ, ఆర్అండ్‌బీ, జీహెచ్ఎంసీ, ఇంధనశాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సమావేశంలో డీజీపీ రవిగుప్తా, అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి, ప్రభుత్వ కార్యదర్శి రాహుల్ బొజ్జా, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, ఆరోగ్యశాఖ కమిషనర్ క్రిస్టినా, ఆర్అండ్‌బీ కార్యదర్శి శ్రీనివాస్‌రాజు, టీఎస్ఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## యువజనోత్సవాలు యువతలో స్ఫూర్తి నింపాలి
### వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్.
### యువత శక్తి ముందు ఏ శక్తి సాటి రాదు
### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.

వనపర్తి డిసెంబర్ 23.( అక్షరం న్యూస్)

వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలోని ఆడిటోరియంలో శనివారం వనపర్తి జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువజనోత్సవాలను వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డితో కలిసి ప్రారంభించిన వనపర్తి జిల్లా కలెక్టర్ తేజ నందలాల్ పవార్.

ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ యువత శక్తి ముందు ఏ శక్తి సాటి రాలేదని, యువత కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకొని వనపర్తి జిల్లాకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా కోరారు.

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతు యువజన ఉత్సవాల్లో భాగంగా వివిధ కళా రంగాలలో విద్యార్థుల కోసం చేపడుతున్న పోటీలలో విద్యార్థులు ప్రతిభను కనబడచాలని సూచించారు. యువత ఉక్కు సంకల్పంతో లక్ష్యాలను అధిరోహించాలని కోరారు. 'వంద మంది యువకులును నాకు ఇవండీ... దేశంలో నేను క్రాంతి తీసుకోవస్తాను అన్న వివేకానందుడి మాటలను జిల్లా కలెక్టర్ గుర్తు చేస్తూ యువతలో స్ఫూర్తి నింపారు. యువత, విద్యార్థులు స్వామి వివేకానంద చూపిన మార్గాలకు అనుగుణంగా జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి సేవ చేయాలన్నారు. విద్యార్థులు తమ మేధాశక్తి ని ఉపయోగించి ఉన్నత స్థాయిలో రావాలని, యువతలో ఉన్న శక్తి ని వెలికి తీసి నాయిపుణ్యంతో ప్రతిభ చాటాలని సూచించారు. వనపర్తిలో యువజనోత్సవాలను చేపట్టిన అధికారులను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందించారు. అనంతరం విద్యార్థులు జానపద కళా రంగ ప్రదర్శన కార్యక్రమాలను చేపట్టారు.యువజన ఉత్సవాలలో జానపద నృత్యము, జానపద గేయము, కథా రచన, డెకరేషన్, పోస్టర్ మేకింగ్, ఫోటోగ్రఫీ పోటీలను నిర్వహించారు. యువజన ఉత్సవాల్లో నిర్వహించిన కళారంగ పోటీలలో 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు అని తెలియజేశారు. విజేతలకు వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్ బహుమతులను ప్రధానం చేసి అభినందించారు. మొదటి బహుమతి పొందిన విజేతలను రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాల్లో పాల్గొనడానికి పంపుతామని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, వనపర్తి ఎంపీపీ కిచ్చా రెడ్డి, యువజన, క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రమంత్రి గడ్కారీ బీసీలకు క్షమాపణ చెప్పాలి : ఆర్.కృష్ణయ్య



హైదరాబాద్, డిసెంబర్ 23 (అక్షరం న్యూస్)

కులగణన చేపడితే సమాజ విభజన జరుగుందని కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ ప్రకటించడం సిగ్గుచేటని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన కాచిగూడలో నిర్వహించిన బీసీ ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు

కేంద్ర మంత్రి తక్షణమే 70 కోట్ల మంది బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కులాల వారీగా జనాభా లెక్కలు తీసి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్‌పీటీసీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 20 నుంచి 42 శాతం వరకు పెంచాలని తెలిపారు. విద్యా, ఉద్యోగాల రిజర్వేషన్లను 25 శాతం నుంచి 52 శాతానికి పెంచాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు.కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చేర్చిన బీసీల డిమాండ్‌లను వెంటనే అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుజ్జ కృష్ణ,నీలం వెంకటేశ్,కోట్ల శ్రీనివాస్, సుధాకర్,మధుసూదన్, రామకృష్ణ, పృద్వీగౌడ్, బలరామ్, కమలాకర్,లడ్డూపటేల్, కరుణశ్రీ, కోటీశ్వరి,నందగోపాల్ పాల్గొన్నారు.

## మోహదీపట్నం అంకుర ఆసుపత్రిలో
# ఘోర అగ్ని ప్రమాదం



హైదరాబాద్, డిసెంబర్ 23 (అక్షరం న్యూస్)

హైదరాబాద్ నగర పరిధి మెహదీపట్నంలో శనివారం ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. అంకుర ఆసుపత్రిలో భారీగా మంటలు ఎగిసిపడుతున్నాయి. స్థానిక జ్యోతినగర్ ప్రాంతంలోని పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వేలోని పిల్లర్ నెంబర్ 68 దగ్గరలో ఉన్న ఆసుపత్రిలో ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్లతో సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.ఐదో ఫ్లోర్ నుంచి పదో ఫ్లోర్ వరకు మంటలు అంటుకున్నాయి. పైనుంచి అగ్నికీలలు కిందపడుతున్నాయి. అయితే, అగ్ని ప్రమాదానికి కారణాలు తెలియ రాలేదు. ఆసుపత్రిలో ఎక్కువగా గర్భిణులు, చిన్నారులు ఉన్నారు. మంటలను గమనించిన హాస్పిటల్ సిబ్బంది పేషెంట్లను వెంటనే బయటకు పంపారు. హాస్పిటల్ నేమ్ బోర్డుకు మంటలు అంటుకున్నాయి. బోర్డు పక్కనే ఫ్లెక్సీలు అంటుకోవడంతో భారీగా మంటలు ఎగిసిపడుతున్నాయి. షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

సంఘటనా స్థలంలో నాలుగు ఫైరింజన్ల సహాయంతో అగ్నిమాపక సిబ్బంది, జీహెచ్ఎంసీ సిబ్బంది మంటలను ఆర్పివేశారు. సంఘటనా స్థలానికి చేరుకొని సౌత్, ఈస్ట్‌జోన్ పోలీసులు పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదంలో ఆసుపత్రి హోర్డింగ్‌లు కాలిపోయాయని పోలీసులు తెలిపారు. ఎవరికీ ఏమి కాకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. ప్రమాదానికి సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఈనెల 24న కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం రేవంత్ సమావేశం

హైదరాబాద్, డిసెంబర్ 23 (అక్షరం న్యూస్)




రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా జిల్లా కలెక్టర్లు , ఎస్పీలతో సమావేశం నిర్వహించనున్నారు. ఈ నెల 24న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగేసమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతోపాటు మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు, సంబంధిత అధికారులు పాల్గొననున్నారు.ఈ సమావేశంలో ఆరు గ్యారంటీల అమలు, పాలనా యంత్రాంగాన్ని గ్రామ స్థాయికి తీసుకొని పోయే 'ప్రజా పాలన' కార్యక్రమాలపై సీఎం దిశా నిర్దేశం చేయనున్నారు. ఇప్పటికే హైదరాబాద్ లోని మహాత్మ జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో ప్రతీ మంగళ, శుక్ర వారాల్లో నిర్వహిస్తున్న ప్రజావాణిని జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిలో మరింత పకడ్బందీగా నిర్వహించడానికి చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను కలెక్టర్ల సమావేశంలో ప్రకటించే అవకాశముంది.

# పీవీకి భారతరత్న ఇవ్వాలి

పీవీకి భారతరత్న ఇచ్చి గౌరవించాలి. కాంగ్రెస్ చేసిన అన్యాయం ఏదైతే ఉందో దాన్ని సరిదిద్దాలి. ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఏదైతే డిమాండ్ చేశామో.. ఇప్పుడు కూడా అదే అడుగుతున్నాం. పీవీ నర్సింహ రావుకి సముచిత స్థానం కల్పించాలి. పరిపాలనలో సమూల మార్పులు తెచ్చి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి పీవీ నరసింహ రావు. భూమిని పేదవాడికి అందుబాటులోకి తీసుకొచ్చిన వ్యక్తి పీవీ. పేదలకు భూములు పంచడానికి పీవీ బలమైన పునాదులు వేశారు. పీవీ మన మధ్య లేకపోయినా వారి సంస్కరణలు సదా ఆచరణీయం' అని కేటీఆర్ పేర్కొన్నారు.తెలంగాణ ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని శ్రీ పీవీ నరసింహరావు గారి వర్ధంతి సందర్భంగా.. పీవీ ఘాట్ వద్ద నివాళులర్పించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వారితో పలువురు బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు నాయకులు ఉన్నారు.

## రాష్ట్ర ఎన్నికల కమిషన్
# కీలక నిర్ణయం..

ఓటర్ల జాబితా ముసాయిదాను ప్రచురించి అదే రోజు నుంచి 22వ తేదీవరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. వచ్చిన దరఖాస్తులను ఫిబ్రవరి రెండవ తేదీవరకు పరిష్కరిస్తారు. ఫిబ్రవరి 6లోగా డేటాబేస్‌లో అప్‌డేట్ చేసినతరువాత ఫిబ్రవరి 8న తుది జాబితా ప్రచురిస్తారు.

వచ్చే ఏడాది అక్టోబర్‌లోగా 18సంవత్సరాలు నిండుతున్నవారు కూడా ముందస్తుగా ఓటర్ల జాబితాలో పేరు నమోదుకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. అయితే, వీరి దరఖాస్తుల పరిశీలన మాత్రం అక్టోబర్ 1 తరువాత నిర్వహించే ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం సందర్భంగా చేపడతారు. ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1లోగా 18సంవత్సరాలు పూర్తవుతున్నవారు కూడా ఓటర్ల జాబితాలో పేరు నమోదు కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. మరోవైపు, ఈ నెల 20వ తేదీనుంచి వచ్చే ఏడాది జనవరి ఐదవ తేదీ పోలింగ్ స్టేషన్ల రీ-ఎరేంజ్‌మెంట్, ఓటర్ల జాబితా, గుర్తింపు కార్డుల్లోని లోపాల సవరణ, ఓటర్ల జాబితాలోని ఫోటోల్లోని లోపాల సవరణ, పోలింగ్ కేంద్రాల సరిహద్దుల సవరణ తదితర ప్రక్రియను పూర్తిచేయనున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది.

ఓటర్ల జాబితా సవరణ షెడ్యూల్ ఇదే
సమీకృత ఓటర్ల జాబితా ముసాయిదా ప్రచురణ %--% 2024 జనవరి 6- 06-01-24
సవరణలు, అభ్యంతరాలకు గడువు %--% 2024 జనవరి 6 నుంచి జనవరి 22 వరకు
దరఖాస్తుల పరిష్కారం %--% 2024 ఫిబ్రవరి 2
డేటాబేస్‌లో అప్‌డేట్ - 2024 ఫిబ్రవరి 6
ఓటర్ల తుది జాబితా ప్రచురణ -2024 ఫిబ్రవరి 8

# ఏసీబీ డీజీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్



హైదరాబాద్, డిసెంబర్ 23 (అక్షరం న్యూస్)

తెలంగాణ ఏసీబీ డీజీగా ఐపీఎస్ ఆఫీసర్ సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏసీబీ కార్యాలయం ఉద్యోగులు, ఇతర సిబ్బంది సీవీ ఆనంద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మొన్నటి వరకు హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా కొనసాగిన సీవీ ఆనంద్‌ను.. ఇటీవల కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను ఏసీబీ డీజీగా నియమించిన సంగతి తెలిసిందే.

రెండేండ్ల పాటు హైదరాబాద్ సీపీగా కొనసాగాను అని సీవీ ఆనంద్ తెలిపారు. శాంతి భద్రతలను పటిష్టంగా ఉంచామని, అది వృత్తిపరంగా చాలా సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఒకేసారి అన్ని రకాల పండుగలు వచ్చినప్పటికీ, ఎక్కడా కూడా మత సామరస్యం దెబ్బతినకుండా ప్రశాంతంగా పండుగలను నిర్వహించామని తెలిపారు. సైబర్ క్రైమ్‌లో గతంలో ఎన్నడూ చూడని నేరాలను చూశామన్నారు. ఇక ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నామని సీవీ ఆనంద్ తెలిపారు.

# హిజాబ్‌పై నిషేధాన్ని తొలగిస్తాం

హైదరాబాద్, డిసెంబర్ 23 (అక్షరం న్యూస్)

రాష్ట్రంలో అమలులో ఉన్న హిజాబ్‌పై నిషేధాన్ని తొలగిస్తామని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తెలిపారు. చామరాజనగర్ జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడు తూ రాష్ట్రంలో హిజాబ్ నిషేధాన్ని తొలగించే విషయమై అధికారులకు సూచించానని, త్వరలోనే పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్ అనేది బోగస్ అన్నారు. దుస్తులు, కులమతాల ఆధారంగా సమాజంలో ప్రజలను విభజించే ప్రక్రియను బీజేపీ అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం అందరికీ గ్యారెంటీలు అందిస్తోం దన్నారు. బీజేపీ వారు గృహలక్ష్మి, గృహజ్యోతి, శక్తి గ్యారెంటీ, పది కిలోల బియ్యం పొందడం లేదా అని ప్రశ్నించారు.

# రైతన్నలే దేశానికి వెన్నుముక

## క్రిస్మస్ కిట్లు పాస్టర్లకు పంపిణీ

### -రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్23/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోక్రిస్మస్ కిట్లను పాస్టర్లకు పంపిణీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి.కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి సెక్రటరీ అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే డా ఎస్ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు క్రిస్మస్ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రిస్మస్ కిట్లను శనివారం అయిజ మండల కేంద్రంలోని ఎంబీఆర్ ఫంక్షన్ హాల్ నందు నాలుగు మండలాలకు సంబంధించిన ఇటిక్యాల రాజోలి వడ్డేపల్లి మరియు అయిజ మండలాల్లో ఉన్నటువంటి అన్ని చర్చులలో తమ సేవలు అందిస్తున్నటువంటి పాస్టర్లకు వారి కుటుంబాలకు మూడవసారి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ తరపున ఏర్పడినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి క్రిస్మస్ కిట్లను సంపత్ కుమార్ ఆదేశాలతో కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ తమ యొక్క ప్రార్థనతో ఈ ఐదు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ పాలనలో పది సంవత్సరాలు ప్రజలు పడ్డ కష్టాలన్నీ లతొలగిపోయి కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు ముఖ్యంగా మన నడిగడ్డ డాక్టర్ డా ఎస్ఏ సంపత్ కుమార్ కి మంచి జరగాలని ప్రార్థన చేస్తూ ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు సంబంధించినటువంటి పాస్టర్ కుటుంబాలకు మరియు నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చినటువంటి క్రిస్మస్ కిట్లను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతినగర్ దేవేంద్ర,మూడవ వార్డు కౌన్సిలర్ గిత్తల దేవరాజు, మండల పార్టీ అధ్యక్షులు అయిజ ఉత్తనూర్ జయన్న, రాజోలి మండల పార్టీ అధ్యక్షుడు దస్తగిరి,జానయ్య,దేవేంద్ర, కుమార్,రాజు,నారాయణ తదితర వారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.

## క్రీడా నైపుణ్యం వెలుగుతీస్తూ విద్యార్థులను రాష్టస్థాయి క్రీడలలో పాల్గొనేటట్లు కృషి చేయాలి



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్23/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోజోగుళాంబ గద్వాల్ అయిజ మండల కేంద్రంలో బబ్రైట్ స్టార్ పాఠశాల విద్యార్థిని ఎస్పీ కిరణ్ ను అభినందించిన ప్రిన్సిపాల్ ఎస్తైరు.అనంతరం 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి కోకో అండర్ 14 ఇయర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్ ఆసిఫాబాద్లో నిర్వహించిన టోర్నమెంట్ లో పాల్గొని వచ్చిన బ్రైట్ స్టార్ స్కూల్ విద్యార్థి ఎస్పీ కిరణ్ ను అభినందిస్తూ విద్యార్థుల యొక్క క్రీడా నైపుణ్యం వెలుగుతీస్తూ విద్యార్థులను రాష్టస్థాయి క్రీడలలో పాల్గొనేటట్లు కృషి చేస్తున్న. పీఈటి సుబ్బన్న అభినందించారు. ప్రతి ఒక్కరు కూడా ఈ విధంగా రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో ఆడే విధంగా తయారు కావాలని విద్యార్థులకు తెలియజేశారు.

## విద్యాభివృద్ధిలో సాంకేతిక రంగ పాత్ర కీలకం




**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్23/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోవిద్యాభివృద్ధిలో సాంకేతిక రంగ పాత్ర కీలకం. జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐటి టెక్నాలజీ రంగం లో భాగంగా శరత్ కుమార్ పట్టారు ప్రస్తుతం మైసూర్ లోని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ హెడ్ పేటెంట్ సెల్ గా పనిచేస్తున్నారు. సీఐపీఏఎం ఉద్యోగ భవన్ న్యూఢిల్లీలో అసిస్టెంట్ మేనేజర్ గా సేవలందించడం,మొదలగు ఎన్నో సాంకేతిక అగ్రి, బిజినెస్ ను సులభతరం చేయడం జరిగింది. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సాంకేతిక రంగంలో అభివృద్ధి సాధించడం కోసం విద్యా ఉద్యోగరీత్యా విద్యార్థులు తెలుసుకోవాల్సిన అనేక అంశాలను విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. దేశ భవిష్యత్తు విద్యార్థి విద్యార్థిని విద్య ఉద్యోగరీత్యా ఆధారపడి ఉందని తప్పకుండా యువత సాంకేతిక రంగంలో ముందుండాలని దీని ఆవశ్యకత చాలా ప్రాముఖ్యమని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి శశిధర్ రెడ్డి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.ఎస్.డి రాజు, అధ్యాపకులు సి.రాజగోపాల్ శ్యాంసుందర్,రంగస్వామి, శ్రీజ ,భరత్,అంజి, శేఖర్, గోపాల్, రమేష్, మోహన్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## -అన్ని అడ్డంకులను అధిగమించి లక్ష్యాన్ని చేరుకోవాలి.

### -కె రవీంద్ర ధీర మోటివేషనల్ స్పీకర్ అండ్ ట్రైనర్

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్23/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలో అన్ని అడ్డంకులను అధిగమించి లక్ష్యాన్ని చేరుకోవాలి కె రవీంద్ర ధీర మోటివేషనల్ స్పీకర్ అండ్ ట్రైనర్. అయిజ మండల కేంద్రంలోని జడ్పీ.హెచ్.ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు జీవితంలో ఎదురయ్యే ఆటంకులు ఎదుర్కొంటూ తమ జీవిత లక్ష్యాన్ని చేరుకోవాలి. ముఖ్యంగా భవిష్యత్తులో అమ్మాయిలకు ఉజ్వల భవిష్యత్తు కలదని, ఇప్పటినుంచి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని వాటికోసం ఒక ప్రణాళిక వేసుకొని చేరుకోవాలని అలాగే విద్యార్థులకు ఏ విధంగా చదువుకోవాలో పరీక్షలను ఎలా ఎదుర్కోవాలి. అనే అంశాలపై ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గెజిటెడ్ హెడ్మాస్టర్ బేబీ కళా ఉపాధ్యాయులు భీమేష్ మరియు అనూష,విద్యార్థులు పాల్గొన్నారు.









## రైతులను సన్మానించిన సర్పంచ్ మల్లేష్

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), డిసెంబర్ 23:**
తల్లి దండ్రులు జన్మనిచ్చినా దేవుళ్ళు, గురువులే మన బతుకు నేర్పినా దీపాలు, సైనికులు దేశ రక్షణ మూలస్థంభాలు, కడుపు నింపేటి రైతులే దేశ వెన్నెముకలు అని అట్టి రైతులను రక్షించుకుందామని వెల్ది గ్రామ సర్పంచ్ కొయ్యడ మల్లేష్ అన్నారు.శనివారం రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా చౌదరి చరణ్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరంసర్పంచ్ కొయ్యడ మల్లేష్ మాట్లాడుతూ దేశ దివంగత ప్రధాని చౌదరి చరణ్ సింగ్చేసిన అనేక ఉద్యమాల వల్ల జమీందారీ చట్టం రద్దై, కౌలుదారీ చట్టం అమలులోకి వచ్చిందని అన్నారు. రైతులకు బ్యాంక్ ఋణాలు అందించే విధానము ప్రవేశపెట్టబడిందని అన్నారు. రైతుల గురించి, వ్యవసాయరంగం గురించి అంతగా ఆలోచించి, వారి సమస్యల పరిష్కారానికి కృషిచేసిన చరణ్ సింగ్ సేవలకు గుర్తుగా ప్రభుత్వము చరణ్ సింగ్ జన్మదినోత్సవాన్ని జాతీయ రైతు దినోత్సవంగా ప్రకటించిందని గుర్తు చేశారు. బంగాలాలు ఎన్ని ఉన్న, బంగారం ఎంత ఉన్న, వేదాలు చదివినా.. హొదాలు పెరి గినా కడుపులో జీవుడాకలి కేక వేయగనె ఐదేళ్లు నోట్లోకి పోవుటకు రైతే మూలం అని అన్నారు. రైతన్న రేయి పగలనక రెక్కలను ముక్కలు చేసి పండించినట్టి ధాన్యపు రాశు లన్నిటితో భూమండలాన కోట్లాది కడుపులు నింపుతున్న రైతన్న అలుపెరుగని శ్రామిక జీవి అని అభివర్ణించారు. బీడు భూముల్ల రత్న రాశులను పండించినా గొప్పలే చెప్పుకోనట్టి నిస్వార్థ జీవి రైతు అని అన్నారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతను ప్రతీ ఒక్కరు గౌరవించాలనీ అన్నారు. రైతే రాజు కావాలనీ, వ్యవసాయం పండుగ కావాలనీ, సిరిసంపదలు పెరగాలనీ, క్రూరనియంతల ఉక్కు సంకెళు తెంచాలనీ, పుడమి తల్లి ఆశీస్సులతో మళ్ళీ రైతే రాజు కావాలనీ, రైతులందరికీ జాతీయ రైతుల దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం గ్రామంలోని 70 మంది రైతులను ఘనంగా శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ సింగిరెడ్డి తిరుమల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సాయి, వార్డు సభ్యులు దర్శనాల రవి, జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నూనెముంతల యాకస్వామి, రైతులు గొనె సుధాకర్ రెడ్డి, అరెళ్ల మురళి, దున్నపోతుల సత్తయ్య, పెద్దగోని యాదగిరి, పెంతల బుచ్చి రెడ్డి, సుధాకర్, నక్కల ఆశయ్య, రాసమల్ల మహాత్మ, నీలం రామాంజనేయులు, కొయ్యడయాదగిరి, తాడూరి రమేష్, పెండ్లి ప్రతాప్ రెడ్డి, ఆరెళ్ల సత్తయ్య, దాచెపల్లి లక్ష్మీనారాయణ, కొయ్యడ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## రసమయి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ శ్రేణులు....



**కరీంనగర్, తిమ్మాపూర్ డిసెంబర్ 23 (అక్షరం న్యూస్)**
మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తిమ్మాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మొరపల్లి రమణారెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ శ్రేణులు.ఈ సందర్భంగా మొరపల్లి రమణా రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వెంటనే బేశరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే మానకొండూర్ నియోజకవర్గం నుంచి రసమయిని ప్రజలు తరిమికొట్టారని, ఎమ్మెల్యే కవ్వంపల్లి పై పిచ్చి కూతలు కూస్తే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఊరికిచ్చి తరిమికొడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎంపీ ఎలక్షన్ వరకే మానకొండూర్ నియోజకవర్గంలో వుంటారాని, డబ్బులు దండుకొని పరారీ అవతారని అన్నారు.తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు గ్యారంటీలను అమలుచేసిందని, ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వసతులు కల్పించండి..


### మంత్రి పొన్నం కు కెజిబివి అధ్యాపక బృందం వినతి



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 23 (అక్షరం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మౌళిక వసతులు కల్పించాలని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, అధ్యాపకుల బృందం రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతిపత్రం అందజేశారు. శనివారం మండలంలోని వంగర గ్రామానికి విచ్చేసిన మంత్రిని కలిసి పాఠశాల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ ఆదనపు తరగతి గదులు, మరుగుదొడ్ల పెంపు, విద్యార్థులు చదువుకోవడం కోసం ప్రత్యేక గదులు, మంచి నీటికి శాశ్వత పరిష్కారం, దోమలు రాకుండా జాలి తలుపులు బిగించాలని విన్నవించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కాలేజీ అధ్యాపక బృందం పి.జ్యోతి, ఇ. శ్రీదేవి, ఎం.శారదా, ఆర్. శ్రావణి, బి. కవిత, బి. అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో మౌలిక వసతుల కల్పనకు మంత్రి పొన్నంకు వినతి.

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 23 (అక్షరం న్యూస్):**
దివంగత భారత మాజీ ప్రధాని పీవీ నర్సింగారావు స్వగ్రామం వంగర లోని డాక్టర్ పివి రంగారావు బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల కల్పన కోసం బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు శనివారం డాక్టర్ పివీ రంగారావు గురుకుల పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ అనపురం రమేశ్ వినతి పత్రాన్ని అందజేశారు. వినతి



పత్రంలో డాక్టర్ పీవీ రంగారావు బాలికల గురుకుల పాఠశాలలో 571 మంది బాలికలు ఉన్నారని, వేసవి కాలం వస్తే తాగు నీటి సమస్యతో బాలికలు ఇబ్బందులు పడుతున్నారని,గురుకుల ప్రాంగణంలో రాత్రి వేళల్లో విష పురుగులు తిరుగుతున్నందున గురుకులం లో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు తో పాటు సరిపడా బాత్ రూములు, మూత్రశాలలు ఏర్పాటు చేయాలని వినతి పత్రం లో పేర్కొన్నారు.అంతకు ముందు గురుకులంలో దివంగత మాజీ భారత ప్రధాని పీవీ నర్సింహారావు19 వ వర్ధంతి సందర్భంగా విద్యార్థినులు భారత మాజీ ప్రధాని పీవీ నర్సింగరావు గూర్చి ఉపన్యాస అనంతరం చిత్ర పటానికిన పూల మాలలు వేసి నివాళులు అర్పించినట్లు ఎస్ఎంసి చైర్మన్ అనపురం రమేశ్ తెలిపారు. ఇక్కడ గురుకుల ఏటిపి సారిక,సిబ్బంది భార్గవి, అముక్త,సుభాష్,మహేష్,మాధవి,రవి,పిఈటి నిర్మల,టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థినులు ఉన్నారు.

## క్రీడాకారులను అన్నివిధాల ప్రోత్సహిస్తాం

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే. నాయిని



**హన్మకొండ జిల్లా / జోహార్ లాల్ నెహ్రూ స్టేడియం/పశ్చిమ నియోజకవర్గం /అక్షరం న్యూస్**
:స్కూల్ గేమ్ ఫెడరేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో హన్మకొండ లోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియం రాష్ట్ర స్థాయి అండర్ -19 బాల బాలికల కబడ్డీ క్రీడా పోటీలు ముగింపు రోజున వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనాడు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ యువతీ యువకులను క్రీడ రంగాల్లో రాణించడానికి ప్రత్యేకమైనటువంటి పాలసీని తీసుకువచ్చి వారిని అభివృద్ధి పరుస్తామని అన్నాడు.
క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహం చేస్తాయియువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అందుకు తల్లితండ్రులు సహకరించాలని కోరాడు.క్రీడలు వ్యక్తీ లోని నాయకత్వ లక్షణాలను తట్టి లేపడంతో పాటు టీం స్పిరిట్ ఐకమత్యాన్ని పెంపొందించేందుకు దోహదపడుతాయిఆటల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలి.క్రీడలు ఆడే వారే అభివృద్ధి సాధిస్తాదన్నది నేడు దేశం మనోభావనగా మారింది. యువతరం భవిష్యత్తు నేడు శరీర ధారుడ్యం, ఉపాధి, క్రీడలతో ముడిపడి ఉందన్నాడు. మారిన క్రీడా విధానం వల్ల భారతదేశం ఇటీవల ఎన్నో క్రీడా విజయాలు సాధించిందనని అన్నాడు.చిరుప్రాయంలోనే ఆ ప్రతిభను గుర్తించి వారి నైపుణ్యానికి మెరుగులు దిద్దాల్సిన ప్రతి తల్లితండ్రులపై ఉందని అన్నాడు.అనంతరం వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఓలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పోరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, పోతుల శ్రీమాన్, సయ్యద్ విజయ శ్రీ రజాలి, టిపిసిసి కార్యదర్శి బిన్ని లక్ష్మణ్, మాజీ కార్పొరేటర్లు సుంచు అశోక్, గుంటి కుమార్, డి వై ఎస్ ఓ. కుమార్,డి ఈ ఓ. అబ్దుల్లా హై, హనుమకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల సారంగపాణి, వరంగల్ జిల్లా పి ఈ టీ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సెక్రటరీ దస్ర నాయక్, కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కొత్త కృష్ణా రెడ్డి నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కందుల సృజన్ కాంత్, వరంగల్ పి ఈ టీ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సేక్రేత్రరి ప్రభాకర్ రెడ్డి, పి ఈ డి తాత్కాలిక కోచ్ కబడ్డీ శంకర్, ఎం.డి. అబ్దుల్లా ఖాన్,అక్రం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ పాఠశాలల్లోముందస్తు క్రిస్మస్ వేడుకలు




**జ్యోతి నగర్ డిసెంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
స్థానిక విశ్వభారతి, నవోదయ, సెయింట్ జోసెఫ్ పాఠశాలల్లో క్రైస్తవుల ముఖ్య పండుగ అయినటువంటి క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని శనివారం ముందస్తు వేడుకలు నిర్వహించారు. సాంప్రదాయానికి మారుపేరుగా ఉన్నటువంటి విశ్వ భారతి విద్యా సంస్థలలో అన్ని పండుగలతో పాటు ఈరోజు క్రిస్మస్ పండుగ కూడా ముందస్తుగా చేశారు. ఈ పండుగ ఈ కార్యక్రమంలో ఏసుక్రీస్తు యొక్క పూర్తి బయోగ్రఫీని కళ్ళకు కనిపించినట్లుగా టీచర్ల సహకారంతో విద్యార్థులతో చేపించారు, ఈ కార్యక్రమంలో క్రైస్తవుల పాటలు క్రైస్తవ మతానికి సంబంధించి కొన్ని నాటికలు అద్భుతంగా ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ బందారపు తిరుపతి గౌడ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ అభినందించారు



# యాజమాన్యానికి వ్యతిరేకంగా పోరాడేదే కార్మిక సంఘం.

## ప్రభుత్వ విధానాలను ప్రశ్నించేదే నిజమైన ట్రేడ్ యూనియన్. ఏఐటియుసి నాయకుల ఉద్బోధ.






**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 23/అక్షరం న్యూస్:**
యాజమాన్యానికి వ్యతిరేకంగా పోరాడేదే కార్మిక సంఘం ఐతే ప్రభుత్వ విధానాలను ప్రశ్నించేదే నిజమైన ట్రేడ్ యూనియన్ అని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల రాజు,ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు. శనివారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికే 2.ఇంక్లయిన్ లో జరిగిన గేట్ మీటింగ్ లో వారు పాల్గొని మాట్లాడుతూ పాలక ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ యాజమాన్యానికి వ్యతిరేకంగా పోరాడేదే నిజమైన కార్మిక సంఘమని, అలాంటి చరిత్ర కలిగిందె ఏఐటియుసి అని వారు పేర్కొన్నారు. కేవలం అధికార పార్టీ ని, అధికారులను నమ్ముకుని పని చేయడమంటే ట్రేడ్ యూనియన్ పద్ధతులకు వ్యతిరేకమని, అది పైరవీల పోకడలకు తార్కాణమని వారన్నారు.దేశంలో ఏనాడో పుట్టిన ఏఐటియుసి ఈనాటికీ పటిష్టంగా నిలబడి కొనసాగుతున్నదని,అందుకు కార్మిక వర్గం ఆదరాభి మానాలే కారణమని వారన్నారు.కార్మికుల సంరక్షణ, సంక్షేమం కోసం 44 చట్టాలను సాధించుకుంటె, పెట్టుబడి దారీ అనుకూల పాలక వర్గాలు వాటిని రూపుమాపే ప్రయత్నాలు చేస్తున్నారని వారు విమర్శించారు.వారిని అడ్డుకోవాలంటె ఆరితేరిన,అనుభవమున్న ఏఐటియుసి వెనుక శ్రమజీవులు అంతా సమీకృతం కావాలని వారు పిలుపునిచ్చారు. సింగరేణి లో ఏఐటియుసి గెలిస్తే గని కార్మికులకు నీడగా,దేశవ్యాప్త కార్మికోద్యమాలకు సహాయకారిగా ఉంటుందని వారు పేర్కొన్నారు.గని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి రాష్ట్ర సమితి అండదండగా ఉంటుందని వారు ప్రకటించారు.డిసెంబర్ 27 న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో నక్షత్రం గుర్తుపై ఓటు వేసి ఏఐటియుసి ని గెలిపించాలని వారు కార్మికులను కోరారు.ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు రంగు శ్రీనివాస్,మాదన మహేష్,ఎస్ వెంకట్ రెడ్డి,బోగ సతీష్ బాబు,సోహేల్,దొంత సాయన్న,గండి ప్రసాద్,పర్లపెల్లి రామస్వామి,కన్నం లక్ష్మి నారాయణ,గౌతం గోవర్ధన్, నాగేందర్,పోన్నాల వెంకటయ్య,మాటూరి యాదయ్య, గుడాల శ్రీదర్,చీకటి అంజయ్య,బి.సమ్మయ్య, ఏ.వి.ఎస్ ప్రకాశ్,పెరుమాండ్ల రమేష్ గౌడ్,బుర్ర భాస్కర్ గంగారపు చంద్రయ్య,సిర్ర మైసయ్య,పడాల కనకరాజు, బూడిద మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

**జిడికే టూ ఇంక్లైన్ నుంచి ఏఐటియుసి లో చేరిన కార్మికులు.**

గేట్ మీటింగ్ అనంతరం జిడికే టూ ఇంక్లైన్ లో పని చేస్తున్న దాదాపు 50 మంది కార్మికులు ఏఐటియుసి లో చేరగా వారికి నాయకులు కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. చేరిన వారిలో సిఐటియు పిట్ సహాయ కార్యదర్శి కుడుదుల సతీష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ముందు డబల్ ఇండ్ల కోసం లబ్ధిదారుల ఆందోళన

- డిపిఓ కు వినతి పత్రం అందజేత
- పంపిణీ చేసిన డబల్ ఇండ్లను రీ సర్వే చేయాలి
-కార్మిక సంఘం నాయకులు ముద్రకోల ఆంజనేయులు



**రాజన్న సిరిసిల్ల/ గంభీరావుపేట/డిసెంబర్ 23 (అక్షరం న్యూస్)**
గంభీరావుపేట మండల కేంద్రంలో పంపిణీ చేసిన డబల్ ఇండ్లను రీ సర్వే చేయాలని మేజర్ గ్రామపంచాయతీ ముందు లబ్ధిదారులు ఆందోళన చేపట్టారు.గ్రామపంచాయతీలో ఈజీ ఎస్ సమావేశం జరుగుతున్న సందర్భంలో డబల్ ఇండ్లు రాని నిరుపేద ప్రజలు ఈజీ ఎస్ సమావేశాన్ని అడ్డుకున్నారు.డబల్ ఇండ్ల సమస్యను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.ఈజీ ఎస్ సమావేశంలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఇన్చార్జి కార్యదర్శి,ఉండడంతో డబల్ ఇండ్ల సమస్యలను పరిష్కారం చేయాలని లేనిచో సమావేశాన్ని బహిష్కరిస్తామని హెచ్చరించారు.అక్కడి సమావేశంలో ఉన్న జిల్లా పంచాయతీ అధికారి,డీపీ ఓ కి మండల కేంద్రంలో పంపిణీ చేసిన డబల్ ఇండ్లలో అవకతవకలు జరిగినాయని, వాటి సమస్యను పరిష్కారం చేసి ఇక్కడ నుండి వెళ్లాలని అర్జిదారులు గ్రామపంచాయతీ ముందు బైటయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ బహుజన బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ముద్రకోల ఆంజనేయులు మాట్లాడుతూ,అనేకసార్లు దరఖాస్తులు చేసుకున్న అర్హులైన వారికి అన్యాయం జరిగిందన్నారు,అర్హులకు కాకుండా అనర్హులకు ఇండ్లు పంపిణీ చేశారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చిన ఇంతవరకు రీ సర్వే చేయడం లేదన్నారు. పంపిణీ చేసిన వారిలో చాలామందికి భూములు స్థిరాస్తులు ఇండ్లు ఉన్నాయని, ఇలాంటి ఆస్తులు లేని నిరుపేదలకు అన్యాయం జరిగిందని,చాలా రోజుల నుండి మేము ఆందోళన చేస్తున్న ఎవ్వరు కూడా మాకు న్యాయం చేయకపోవడం శోచనీయమన్నారు.డబ్బులు తీసుకొని అర్హులకు కాకుండా అనర్హులకు ఇండ్లు కేటాయించారని, గ్రామపంచాయతీ నుండి ఎలాంటి తీర్మానం లేనిది స్థానిక తహసిల్దార్ ఎలా ఇండ్లు పంపిణీతో పాటు ఇండ్ల పట్టాలు ఇస్తారని ఆరోపించారు. గ్రామపంచాయతీలో ఇల్లు రుసుము వారి పేరు మీద ఉన్న కూడా డబల్ ఇండ్లలో వారికి ఏ రకంగా అవకాశం ఇస్తారని, పంపిణీ చేసిన వారిలో వందకు పైగా అనర్హులు ఉన్నారన్నారు. మండల కేంద్రానికి సంబంధించిన వ్యక్తులకు ఇవ్వకుండా వేరే గ్రామం నుండి వచ్చిన వ్యక్తులకు ఇలా డబల్ ఇండ్లలో అవకాశం ఇస్తారని, డబల్ ఇండ్ల మీద రీసెర్వే చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి లకు ఉన్నదని డబల్ ఇండ్ల సమస్యను పరిష్కరించేంతవరకుఆందోళన చేస్తామని, సమస్యను పరిష్కరించని ఎడల సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజాదర్బార్ కు వెళ్లడానికి కూడా సిద్ధంగా ఉన్నామని కార్మిక సంఘం నాయకులు ముద్ర కోల ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 80 మంది డబల్ ఇండ్ల అర్జిదారులు పాల్గొన్నారు.

# గ్లోరియస్ మినిస్ట్రీస్ లో క్రిస్మస్ కనుక పంపిణీ చేసిన మడిపెల్లి మల్లేష్



**జ్యోతి నగర్ డిసెంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన క్రిస్టియన్ నిరుపేదకుటుంబాలకు క్రిస్మస్ పండుగ కానుకగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రామగుండంలోని నియోజకవర్గ నిరుపేద కుటుంబాలకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు శనివారం రోజున గ్లోరియస్ మినిస్ట్రీస్ మెరక్క ఆధ్వర్యంలో గ్లోరియస్ మినిస్ట్రీస్ కు సంబంధించిన కుటుంబాలకు మడిపల్లి మల్లేష్ బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్లోరియస్ మినిస్ట్రీస్ మేరక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన మహోన్నతమైన కార్యక్రమం నిరుపేద క్రైస్తవ కుటుంబాలకు ఒక ఆసరగా ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రభు యొక్క కృప దీవెనలు ఎల్లప్పుడూ ఉంటాయని క్రిస్మస్ పండుగ రోజున ఏ నిరుపేద కూడా దుఃఖంలో ఉండకూడదని ప్రతి ఒక్క నిరుపేదల కళ్ళల్లో ఆనందం చూడాలని మంచి ఆలోచనతో ఆదుకుంటున్నటువంటి ప్రభుత్వానికి మరియు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాక్కన్ సింగ్ గారికి మా గ్లోరియస్ మినిస్ట్రీస్ కుటుంబాల తరఫున ప్రత్యేక వందనాలు తెలియజేస్తున్నామని మెరక్కా తెలిపారు ఈ కార్యక్రమంలో గ్లోరియస్ మినిస్ట్రీస్ పాస్టర్ నిరీక్షన్. పాస్టర్ డానియల్. బ్రదర్ సన్ని.కంతీ వినోద్. భూషణ్.డాన్ సెబెస్టిన్ ప్రాంక్.

# ది లీడ్ ఎస్.ఆర్.కె లో సెమీ క్రిస్టమస్ వేడుకలు



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 23 (అక్షరం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ముల్కనూర్ ది లీడ్ ఎస్.ఆర్. కె పాఠశాలలో సెమీ క్రిస్టమస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ కాశిరెడ్డి ఆదిరెడ్డి కేకును కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లలు ఆలపించిన నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆదిరెడ్డి మాట్లాడుతూ, కుల,మత బేధాలు లేకుండా ఇలాంటి వేడుకలను జరుపుకోవాలని అన్నారు. అన్ని మతాల సారాంశం "దేవుడు ఒక్కడేనని" వివిధ మతాలవారు దేవుణ్ణి ఒక్కొక్క రూపంలో పవిత్రంగా భావిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కవిత, కృష్ణ, ఉమామహేశ్వరి, శిరీష, సంధ్యారాణి, పద్మ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తితగాదాలో అన్నను చంపిన తమ్ముడు.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 23/అక్షరం న్యూస్:**
గోదావరిఖని అడ్డుకుంటపల్లి కి చెందిన దాస నరేష్ 35 సంవత్సరాలు,కులము పద్మశాలి,వృత్తి లారీ డ్రైవర్, శనివారం ఉదయం ఏడున్నర ప్రాంతంలో తన అన్న దాస సురేష్ అనునతనిని ఆస్తి విషయంలో తన అన్నపై పగ పెంచుకొని తన అన్నను చంపాలనే ఉద్దేశంతో అన్న దాస సురేష్ తలపై రోకలుబండతో కొట్టగా చికిత్స గురించి కరీంనగర్లోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో దాస సురేష్ మరణించాడని మృతుని చిన్న తమ్ముడు దాస హరీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు గోదావరిఖని వన్ టౌన్ సిఐ ప్రమోద్ రావు తెలిపారు.

# మహనీయుల జాతరను జయప్రదం చేయండి

## సమత సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్



**జ్యోతి నగర్, డిసెంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:**
ప్రతి సంవత్సరం డిసెంబర్ 24, 25న మహారాష్ట్ర లోని సిరోంచలో జరిపే పూలే, సాహు, అంబేద్కర్ మహనీయుల జాతరను జయప్రదం చేయాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఎన్టిపిసి లోని తన నివాసంలో పెద్దపల్లి జిల్లా నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మహారాష్ట్ర, తెలంగాణ,చతిస్గడ్, ఆంధ్రప్రదేశ్ మొదలగు నాలుగు రాష్ట్రాలను కలుపుకుని బాబాసాహెబ్ అంబేద్కర్వారసులు ప్రతి సంవత్సరం జరుపుకుంటారని తెలిపారు. జాతరకు సుమారు పదివేల కు పైగా అంబేద్కర్ వాదులు హాజరవుతారని, తెలంగాణ రాష్ట్రం నుండి కులమతతారతమ్యాలు లేకుండా రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొని మహనీయుల జాతరనువిజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దుర్గం విశ్వనాథ్, దూట రాజు, చీమల ఆనంద్, దుర్గం వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆకస్మాత్తుగా పలు కార్యాలయను తనిఖీ చేసిన ఎమ్మెల్యే కాంతరావు

**మద్నూర్ /డిసెంబర్ 23(అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
జుక్కల్ శాసన సభ్యుడు ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు మద్నూర్ కేంద్రంలోని పలు ప్రభుత్వ అధికార కార్యాలయను తనిఖీ చేశారు. శనివారం రోజున మద్నూర్ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు వెళ్లడం జరిగింది. అక్కడ స్థానిక ఎస్. ఐ. కృష్ణ లేకపోవడం గమనార్హం. నేరుగా ఎస్. ఐ. ను ఫోన్ ద్వారా పోలీస్ స్టేషన్ యొక్క విధులు తెలుసుకోవడం జరిగింది అక్రమాలకు తావు ఇవ్వకుండా అక్రమ రవాణా పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు . ఇసుక అక్రమ రావణపై దృష్టి పెట్టాలని కోరారు . పశు వైద్య ఆసుపత్రి కి వెళ్లి అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ద్వారా పశువులకు అందుతున్నటువంటి చికిత్సలా గురించి తెలుసుకోవడం జరిగింది. పశు వైద్య సిబ్బంది నియమానుసారం అందుబాటులో ఉండి మూగ జీవలకు చికిత్సలు అందించి రైతులకు, పశుదారులకు పశు వైద్య సేవాలు అందించాలని కోరారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అక్కడే ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రి ని తనిఖీ నిమిత్తం వెళ్లడం జరిగింది. డాక్టర్లు అందుబాటులో లేకపోవడం తో విధులు నిర్వహిస్తున్నటువంటి నర్సుల ద్వారా ఆసుపత్రి లో పేద ప్రజలకు అందుతున్నటువంటి చికిత్సలు, ఆసుపత్రి లో ఉన్నటువంటి సదుపాయాలు, రోజు వారి ఉద్యోగస్థుల రిజిస్టర్ తనిఖీ చేశారు. అక్కడ ఉన్నటువంటి రోగుల ద్వారా వారి యొక్క ఆరోగ్య క్షేమలు తెలుసుకోవడం జరిగింది. నేరుగా డాక్టర్లను ఫోన్ చేసి ఎందుకు గైర్హాజరు అవుతున్నారని తెలుసుకున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తేయ్ ఉద్యోగస్థులు బదిలి చేసుకోవాలని కోరారు. వెనుక బడ్డ మండలం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలు వైద్యం కోసం వస్తేయ్ అందుబాటులో ఉండకుండా రోగస్థులకు ఎలా వైద్య సేవాలు అందిస్తారని హెచ్చరించడం జరిగింది. ఇక నుంచి సమయపాలన పాటించి ఉమ్మడి మండలాల పేద ప్రజలకు నాణ్యమైనా వైద్య చికిత్సలు నిర్వహించలని కోరారు. ప్రత్యేకం గా జుక్కల్ నియోజక వర్గం లో విద్య, వైద్యం పై ప్రత్యక దృష్టి పెట్టి నియోజక వర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ద్వారా సేవాలు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు తెలిపారు. ఎమ్మెల్యే ఆకస్మాత్తుగా ఆయా అధికార కార్యాలయను తనిఖీ చేయడం తో ఉమ్మడి మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఇక నుంచి కాంగ్రెస్ పాలన, ఎమ్మెల్యే కాంత రావు కార్యాలయపై దృష్టి పెట్టడం తో నియోజక వర్గంలో ప్రజలకు సౌకర్యాలు, సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. కార్యలాయ తనిఖీలో ఎమ్మెల్యే కాంత రావు, మాజీ జడ్పీటీసీ సాహెబ్ రావు, మాజీ సర్పంచ్ ధరస్వార్ సాయిలు, పశు వైద్యుడు విజయ్ బండ్వార్, సాయి పటేల్, జావీద్ పటేల్, కుషాల్,సచిన్, తదితరులు పాల్గొన్నారు.



# పల్లెల్లో బెల్ట్ షాపుల జోరు

**పట్టించుకోని అధికారులు**
**ఏదేచ్ఛగా బెల్టు షాపుల నిర్వహణ**
**ప్రజాబంధు పార్టీ జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం**



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/డిసెంబర్ 23(అక్షరం న్యూస్ )**


రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు గంభీరావుపేట మండలంలోని అన్ని గ్రామాలలో బెల్టు షాపులను మూసివేయాలని ప్రజాబంధు పార్టీ సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు. గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో బెల్ట్ షాపులను ఎత్తివేస్తున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే.వారం రోజులపాటు బెల్టు షాపులను మూసివేశారు.అయితే మళ్లీ మండలం కేంద్రంతో పాటు పలు గ్రామాలలో బెల్ట్ షాపులు మళ్ళీ తెరుచుకున్నాయి.బెల్ట్ షాపుల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. గ్రామాల్లో మద్యం మత్తులో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.యువకులు మద్యానికి బానిసలు అవుతున్నారని,సంబంధిత అబ్కారి శాఖ అధికారులు వెంటనే బెల్టు షాపులను మూసివేయాలని ప్రజాబంధు పార్టీ సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దోసల ప్రేమ్ కుమార్ పేరుక జోసెఫ్ ఆనందం కిషన్ సతీష్ పిట్ల రఘు తదితరులు పాల్గొన్నారు.

**బెల్టు షాపుల నిర్వహణపై ఆబ్కారీ శాఖ అధికారుల వివరణ**

బెల్టు షాపులపై అబ్కారి శాఖ సిఐ ఎం పి ఆర్ చంద్ర శేఖరు ను వివరణ కోరగా ప్రభుత్వం బెల్ట్ షాపులను ఎత్తివేసిందని, నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో బెల్ట్ షాపులను ఎవరైనా నిర్వహిస్తే,సీజ్ చేసి నిర్వాహకులపై కేసులు చేస్తామని తెలిపారు.

# శాంతి సౌభ్రాహ్తత్వమే యేసు జననం

## మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 23 అక్షరం న్యూస్**
ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో భాగంగా పెద్దపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం సాయంత్రం మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ క్రిస్మస్ కేకును కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు పురపాలక సంఘ కౌన్సిలర్స్ అయిన నూగిళ్ల మల్లయ్య భూతగడ్డ సంపతు తో పాటు తాడూరి పుష్పకళా శ్రీమాన్ నేతృత్వంలో క్రిస్మస్ వేడుకలు జరిపారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ పురపాలక ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు పెద్దపల్లి పట్టణాన్ని ప్రజలు స్వచ్ఛత వైపు మళ్ళించాలని ఆయన కోరారు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాడూరు శ్రీమాన్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు జననం ప్రపంచ శాంతి సందేశం అని ఉద్ఘాటించారు శాంతి ప్రేమ సౌబ్రాతత్వం తన బోధనల ద్వారా ఏసుక్రీస్తు ప్రపంచ శాంతి దూతగా మారాడని తెలిపారు ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం మేనేజరశివప్రసాద్ తో పాటు నవీన్ సంతోష్ రాధా నరేష్ మహేందర్ శేఖర్ అజయ్ సుజాత రాణి సమత లావణ్యలు పాల్గొన్నారు

# సింగరేణిలో ఎగిరేది గులాబీ జెండానే...

- కార్మికులంతా టిబిజికెఎస్ తోనే
- ఉద్యోగుల సంక్షేమం... కార్మికుల రక్షణకు పెద్దపీట
- నాయకులు పోయినా కార్మికులంతా టీబిజికేఎస్ తోనే
- టీబీజీకేఎస్ గెలుపునకు సమిష్టిగా పని చేద్దాం..కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి
- బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ భవన్లో ముఖ్య నాయకుల ప్రత్యేక సమావేశం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ డిసెంబర్.23/ అక్షరం న్యూస్‌బీ సింగరేణిలో ఎగిరేది గులాబీ జెండానేనని, కార్మికులంతా టిబిజికెఎస్ తోనే ఉన్నారని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. శనివారం రామవరం లోని బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ భవన్లో 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ అధ్యక్షత న జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొన్నారు. అలాగే వార్డు కౌన్సిలర్లు, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, టిబిజికెఎస్ నాయకుల ప్రత్యేక సమావేశం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ సారధ్యంలో టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నేతృత్వంలో ఉద్యోగుల సంక్షేమానికి, కార్మికుల రక్షణకు పెద్దపీట వేశారని, కొంతమంది నాయకులు పదవుల కోసం తల్లి లాంటి పార్టీని కాలదన్నారని, తల్లిపాలు తాగి తల్లిరొమ్ము గుద్దినట్టుగా టిబిజికెఎస్ పై తప్పుడు ప్రచారాలు చేసి పదవుల కోసం యూనియన్ మారారని, ఈ ఎన్నికల్లో జంపింగ్ నాయకులకు తగిన గుణపాఠం తప్పదని, ఒకరిద్దరు నాయకులు పోయినంత మాత్రాన నష్టమేమీ లేదని, కార్మికులంతా టీబిజికేఎస్ తోనే ఉన్నారని, టీబీజీకేఎస్ గెలుపునకు సమిష్టిగా పని చేద్దామని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పిలుపునిచ్చారు. గుర్తింపు సంఘం ఎన్నికలలో కార్మికులంతా ఆత్మసాక్షిగా సీరియల్ నెంబర్ 9 పై బాణం గుర్తుకు ఓటు వేసి టీబీజీకేఎస్ ను గెలిపించాలని కోరారు. 11మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ మాట్లాడుతూ సింగరేణిని కాపాడింది మాజీ సీఎం కేసీఆర్ అని, హక్కులను సాధించింది టీబీజీకేఎస్ అన్నారు. టీబీజీకేఎస్ ను గెలిపించుకుంటేనే కార్మికులకు న్యాయం జరుగుతుందని, కార్మికుల గొంతుక టీబీజీకేఎస్ బాణం గుర్తుపై ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. కార్మికుల పక్షాన నిలబడె ఏకైక సంఘం టీబీజీకేఎస్ అని, 20 వేల డిపెండెంట్ ఉద్యోగాలు కల్పించిన ఘనత కేసీఆర్ దని, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ప్రత్యేక చొరవతో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారన్నారు.

కార్మికుల కోసం గతంలో ఎప్పుడూ లేనన్ని సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి సింగరేణిని కష్టాల నుంచి కాపాడిన బీఆర్ఎస్ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ ను ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు బండారు రుక్మేందర్, వేముల ప్రసాద్, కోలాపురి ధర్మరాజు, బండి నరసింహారావు, సత్యనారాయణ చారి, పల్లపు లక్ష్మణ్, టిబిజికెఎస్ నాయకులు మోరే రమేష్, విజయ్, శివ, బిఆర్ఎస్ నాయకులు మాదా శ్రీరాములు, పూర్ణ, సుందర్ రాజు, యూసుఫ్, సుధాకర్, శివ, మైనార్టీ నాయకులు ఖాజాబక్షి, సింగరేణి కార్మికులు, బిఆర్ఎస్ నాయకులు, టిబిజికెఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.







# నియోజకవర్గ క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

- సర్వమతాల సంక్షేమనే లక్ష్యం ,సుఖ సంతోషాలతో క్రిస్మస్ పండుగను జరుపుకోవాలి
- గడప గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరవేస్తాం
- క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ కానుకల పంపిణీ చేసిన ఎమ్మెల్యే : కూనంనేని సాంబశివరావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ డిసెంబర్.23/అక్షరం టౌన్ న్యూస్ : చట్టసభలో ప్రజా గొంతుక వినిపించాలని ఆకాంక్షతో ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజల పక్షాన గళం విప్పుతానని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు పునరుద్ఘాటించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా కొత్తగూడెం పట్టణ పరిధిలోని అంబేద్కర్ భవన్ నందు ఏర్పాటు చేసిన క్రిస్మస్ కానుకల పంపిణి కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా హాజరై, నిరుపేద క్రైస్తవ కుటుంబాలు పండుగ కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలతోపాటు, ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలు, పథకాలు ప్రతి గడపకు చేరేవిధంగా కృషి చేస్తానని అన్నారు. సర్వమతాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయాల్సిన అవసరం ఉందని, అందుకోసం తన వంతు సహకారాన్ని అందిస్తానని అన్నారు. పండుగల సమయంలో పేద క్రైస్తవ, ముస్లిం, హిందూ కుటుంబాలకు కానుకలు, పండుగ సామాగ్రి అందజేయడంతోనే సరిపెట్టుకోవద్దని, వారి జీవన స్థితిగతుల్లో మార్పు తెచ్చే చర్యలు చేపట్టాలని కోరారు. పేద క్రైస్తవ కుటుంబాలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు, పండుగను సుఖసంతోషాలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కానుకల పంపిణి కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపిపి బాదావత్ శాంతి, ఆర్డీవో శిరీష, ఎమ్మార్వో పుల్లయ్య, మైనార్టీ ఈడీ సంజీవరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, ప్రసాద్, ధర్మరాజు, నాయకులు వాసిరెడ్డి మురళి, కూసపాటి శ్రీను, మంద హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి శోభ..వైష్ణవ ఆలయాల్లో భక్తుల రద్దీ



## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు

కరీంనగర్ /చిగురుమామిడి/ డిసెంబర్ 23 (అక్షరం న్యూస్)

వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని, చిగురు మామిడి మండలం లోని శ్రీ వేంకటేశ్వర స్వామి, ఆలయంలో తెల్లవారు జాము నుంచే ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు బారులు తీరారు.తెలంగాణా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శనం చేసుకున్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ ని ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం చిన్న ముల్కనూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన ముక్కోటి ఏకాదశి వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీత రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకట రమణారెడ్డి,సర్పంచ్ శ్రీమూర్తి రమేష్,ఆలయ చైర్మన్ గందె సంపత్,ఎంపీటీసీ సభ్యుడు మెడబోయిన తిరుపతి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు ప్రముఖ సామాజికసేవకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి, ఆలయ ఇవో కొండపర్తి రాజ్ కుమార్, ఆలయ అర్చకులు శేషం సత్యనారయణ చార్యులు, శ్రీనివాసచార్యులు, ఆలయ అధికారిణి బూట్ల కవిత శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు ముత్యాల మల్లేశ్ యాదవ్,డైరక్టర్లు గుండెకారి మాధవ్,బొల్లబత్తిని మహేష్,తాళ్లపల్లి కిరణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు చిట్టుమల్ల రవీందర్, దాసరి ప్రవీణ్ కుమార్ నేత,ముదిమాణిక్యం ఎంపిటిసి సభ్యుడు ఏలేటి రవీందర్ రెడ్డి, చిన్న ముల్కనూర్ ఎంపీటీసీ పెసరి జమున,పూదరి వేణుగోపాల్ గౌడ్, ఉపసర్పంచ్ జంగ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సాంబారి బాబు, ఓరుగంటి భారతిదేవి, ఎనగందుల లక్ష్మణ్,అందె పర్శారాములు,అందె సురేష్,తదితరులు పాల్గోన్నారు.





## పదవులు ఆశించి కాదు కార్మికుల హక్కుల సాధన కోసం ఐ.ఎన్.టియుసిలోకి..

- ఎం.డి.రజాక్ ,సోమిరెడ్డి ఆధ్వర్యంలో 1500 మంది కార్మికులు ఐ.ఎన్.టియుసి లో చేరిక
- మంత్రి పొంగులేటి తోనే కార్మిక హక్కులు సాధన, ఆయన బాటే కార్మికులది ఎం.డి.రజాక్ ,సోమిరెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /చుంచుపల్లి/ డిసెంబర్.23/ అక్షరం న్యూస్‌బీ పదవులు ఆశించి కాదు కార్మికుల హక్కుల కోసం ,మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై ఉన్న అభిమానం నమ్మకంతోనే ఐ.ఎన్.టియుసి లోకి చేరడం జరిగిందని కొత్తగూడెం ఏరియా కార్మిక నేత ఎం.డి.రజాక్ ,కార్పొరేట్ నాయకులు సోమిరెడ్డి స్పష్టం చేశారు. శనివారం చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీ లోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ నేత డా.శంకర్ నాయక్ అధ్యక్షత న జరిగిన సమావేశంలో పాల్గొన్న కొత్తగూడెం ఏరియా కార్మిక నేతలు ఎం. డి.రజాక్ ,సోమిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ మంత్రి శ్రీనివాసరెడ్డి పట్ల ఉన్న అభిమానంతో యూనియన్ లో చేరుతున్నామని, తాము ఏ పదవులను ఆశించకుండా స్వచ్ఛందంగా ఐ.ఎన్.టియుసి లో చేరుతున్నట్లు తెలిపారు.కార్మికుల సమస్యల పరిష్కారం అధికార కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్టీయూసీ తో సాధ్యమవుతుందని తెలిపారు. గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో పదవులను ఆశించకుండా ఐఎన్టియుసి విజయం కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు శంకర్ నాయక్ మాట్లాడుతూ సింగరేణి గుర్తింపు కార్మిక సంఘంగా ఉన్న టీబీజీకేస్ యూనియన్ నుండి ఇప్పటివరకు 1500మంది ఐఎన్టీయూసీ లో చేరారని, త్వరలోనే మరో వెయ్యి మంది వరకు ఐఎన్టీయూసీ యూనియన్ లో చేరే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి ,ఎం. ప్రభాకర్ , చీకటి కార్తిక్ ,ఆళ్ళ మురళి ,కార్మిక నేతలు ,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహాపడిపూజ

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 22/ అక్షరం న్యూస్ : అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని బండ్ల గూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని 7 వ వార్డ్ లోని రాధా నగర్ కాలనీ హనుమాన్ దేవాలయంలో గురు స్వామి పూర్ణ చంద్రా రెడ్డి గారు శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ గౌడ్, విజయ్ సేనా రెడ్డి, రవికాంత్, సురేందర్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాలేరు నియోజక వర్గంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన...



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 23 / అక్షరం న్యూస్ :/

ఖమ్మం కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పాలేరు నియోజక వర్గంలో ఆదివారం పర్యటించనున్నారు. పర్యటన లో భాగంగా ఉదయం 09.00 గంటల నుంచి మధ్యాహ్నం 02.00 గంటల వరకు నేలకొండపల్లి మండలంలో, మధ్యాహ్నం 03.00 గంటల నుంచి రాత్రి 07.00 గంటల వరకు కూసుమంచి మండలంలో పర్యటస్తారు. ఈ మేరకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు.పర్యటనలో భాగంగా ఆయా మండలాల్లోని గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో చనిపోయిన పలు కుటుంబాలను పరామర్శించి ఓదారుస్తారని తెలిపారు. అదేవిధంగా పలు ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. కావున నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాద్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## బహుజన సమాజ్ పార్టీ సెంట్రల్ కమిటీ కోఆర్డినేటర్ గా నియమితులైన మంద ప్రభాకర్‌కి అభినందనలు..



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 23 / అక్షరం న్యూస్ :/

బహుజన్ సమాజ్ పార్టీ సెంట్రల్ కోఆర్డినేటర్ గా మంద ప్రభాకర్ నియమించిన సందర్భంగా ఖమ్మంలోని మహాత్మ జ్యోతిరావు పూలే ప్రాంగణంలో భోజన సమాజ్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చలకూర బాలరాజు ఆధ్వర్యంలో కార్యకర్తలు అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన ఉద్యమమే భవిష్యత్తుగా బ్రతకని తెలిసిన నాయకుడు బహుజన ఉద్యమాన్ని తన రక్తపు బొట్టులను స్వేధవ బిందువులుగా తన ప్రాణాన్ని పణంగా పెట్టి ఊపిరి పోసిన బహుజన సిద్ధాంత కర్త ప్రభాకర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భోజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు జిల్లా ఉపాధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల నాగరాజు జిల్లా కార్యవర్గ సభ్యులు నాగేశ్వరావు రాజశేఖర్ ఉపేందర్ శివ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిక



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 23 /అక్షరం న్యూస్ :/
ఖమ్మం మండలంలోని తనగంపాడు సర్పంచ్ కేతినేని వేణు ఆధ్వర్యంలో పలువురు బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు. మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో శనివారం వీరికి కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. హస్తం గూటికి చేరినవారిలో వార్డు సభ్యుడు ములకలపల్లి ఉపేందర్ చల్లా సంజీవరావు చల్లా ఉపేందర్ హనుమంతరావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి తిరుమలకొండ నాగరాజు, తొట్ల విజయ్, బోడ వెంకన్న, కందుకూరి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి : కమిషనర్ శరత్‌చంద్ర



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 23/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్లో సానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. శానిటేషన్ పనులను ప్రత్యేక శ్రద్ధ వహించి చేయాలని, ప్రజారోగ్యంను కాపాడాలని సూచించారు. శనివారం కార్పోరేషన్‌లోని 19, 20 వ వార్డులలో శానిటేషన్ పనులను కార్పొరేటర్ సాగర్ గౌడ్ తో కలిసి కమిషనర్ పరిశీలించారు. డోర్ టు డోర్ చెత్త సేకరణ 100% చేయాలనీ, ప్రజలు కూడా ఇంటినుంచి వచ్చే చెత్తను రోడ్లపై పడవేయకుండా బాధ్యతతో చెత్త ఆటోకి ఇచ్చి సహకరించాలని, శానిటరీ జవాన్లు డోర్ టు డోర్ చెత్త సేకరణపై దృష్టి సారిస్తే చెత్త రోడ్ల పైకి రాధని వారికి వివరించారు. 20 వ వార్డు కార్పొరేటర్ సాగర్ గౌడ్ పలు సమస్యలను అనగా వీధి విక్రయధారుల మార్కెట్ సమస్య, ప్రభుత్వ పాట శాలలో సమస్యలను, సీసీ రోడ్డు సమస్యలను కమీషనర్ కు తెలియజేశారు. వాటిని త్వరితగతిన పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్, శానిటరీ జవాన్లు, స్వచ్ఛ ఆటో డ్రైవర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి మంత్రి పొంగులేటి పరామర్శ



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 23 / అక్షరం న్యూస్ :/
మండలంలోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సంగెపు నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా వారి కుటుంబాన్ని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆర్థికసాయం అందించారు. ఆపదలో అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## ఎవరెన్ని కుట్రలు పన్నినా మీ దీవెనలతోనే గెలిచా... మంత్రి పొంగులేటి...





ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 23 /అక్షరం న్యూస్ :/
తాను కష్టాల్లో ఉన్నప్పుడు మీరు చూపించిన ప్రేమ చాలా విలువైనది ఎన్ని శక్తులు ఒకటైనా ఎన్ని కుట్రలు పన్నినా ప్రజల దీవెనలతో గెలిచాను అని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం కూసుమంచి మండలంలో మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో క్రిస్మస్ బట్టలు కళ్యాణ్ లక్ష్మి చెక్కులను శ్రీనివాస్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అనేక గ్రామాల్లో ఇచ్చిన వాగ్దానా లు త్వరలోఅమలు చేస్తామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే రెండు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని త్వరలో మరో రెండు కూడా అమలు చేస్తామని వంద రోజుల్లో ఆరు గ్యారంటీల్లో అమలు చేసే బాధ్యత సీఎం రేవంత్ రెడ్డి తీసుకుంటారని తెలిపారు. అనేకమంది ధరణి తోఇబ్బందులు పడుతున్నారని రెవెన్యూ శాఖ మంత్రి తానే కాబట్టి దానికి పరిష్కారం కనుక్కుంటానని అని తెలిపారు.నమ్ముకున్న ప్రతి ఒక్కరిని కాపాడుకుంటానని తెలిపారు. గతంలో కొంతమంది అనే కేసులు పెట్టారని వాటన్నిటినీ పరిష్కరిస్తానన్నారు. గతంలో ఆగిపోయిన పనులు పూర్తిచేయాలని అధికారులకు సూచించామన్నారు. ఏ ఒక్క అధికారికి డబ్బులు తీసుకొని పోస్టింగ్ లు ఇవ్వమని ప్రజల నుంచి అధికారులు ఒక రూపాయి కూడా తీసుకోకుండా పని చేయాలన్నారు. తనను నమ్ముకున్న ఏ కార్యకర్తకు అన్యాయం జరిగిన చూస్తూ ఊరుకోనని ప్రజలను కోరుకునే ఇందిరమ్మ రాజ్యం కోసం అధికారులు కలిసి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు శ్రీనివాస నాయక్ బోడ మంగీలాల్ రమ్య జడ్పీటీసి బెల్లం శీను ఆర్డీవో గణేష్ అన్ని శాఖల అధికారులు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలపై అదనపు కలెక్టర్‌కు వినతి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 23/ అక్షరం న్యూస్ : గంధంగూడ, బైరాగిగూడ, పీరంచెరువు గ్రామాల్లో నివసిస్తున్న వేల కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రముఖ సామాజిక కార్యకర్త, వైస్ ప్రెసిడెంట్ ఏసీఎఫ్ పీసరి వినయ్ రెడ్డి, తిరుమలా హిల్స్ రెసిడెంట్ వంశీలు అన్నారు. ఈ మేరకు రంగారెడ్డి అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ ను కలిసి సమస్యను వివరించి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గంధంగూడ లోని పాత డంపు యార్డ్ పూర్తిగా క్లీన్ చెయకుండా వదిలెయడం మూలంగా, ఆ చెత్త అంతా పేరుకుపొవడంతో ఈ చుట్టుప్రక్కల గ్రామాలలొని భూగర్భ జలాలు పూర్తిగా పొల్యూట్ అవడం వలన ప్రజలు వీటిని తమ నిత్యావసరాలకు వాడుటకు పనికిరాకుండా పోయాయని తెలియజేశారు. ఈ డంపుయార్డ్ పూర్తిగా తొలగించి, ఈ ప్రాంతాన్ని గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా స్టేడియం మరియు పార్క్ లను అభివృద్ధి చేయాలని కోరారు. చాలా సంవత్సరాలుగా డంపింగ్ యార్డ్ మూలంగా ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కరించేందుకు కృషి చేస్తున్న పీసరి వినయ్ రెడ్డికి ఈ గ్రామాలలో, కాలనిలో వుంటున్న ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## అన్ని మతాలను గౌరవించే పార్టీ కాంగ్రెస్ పార్టీ..

- మంత్రి పొన్నం ప్రభాకర్...



హుస్నాబాద్ /సిద్ది పేట డిసెంబర్ 23(అక్షరం న్యూస్ )
అన్ని మతాలను గౌరవించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రాష్ట్ర రోడ్డు రవాణా మరియు బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక లక్ష్మీ గార్డెన్ లో ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం క్రిస్మస్ సోదరులకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు ప్రభుత్వం తరుపున పండుగ కానుకలను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ 'అన్ని మతాలను గౌరవించే పార్టీ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రంలో ఎంత ఆర్థిక సంక్షోభం ఉన్న సంక్షేమ కార్యక్రమాలన్ని అమలు చేస్తాం.అని అన్నారు. హుస్నాబాద్ లో మెడికల్ కాలేజ్, ఆర్టీవో కార్యయలం ఏర్పాటుకు స్థల సేకరణ చేస్తున్నాం. హుస్నాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి, భూ నిర్వాసితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసేలా కృషి చేస్తా. హుస్నాబాద్ నియోజక వర్గాన్ని నిర్లక్ష్యం చేయనని క్రిస్మనస్ సాక్షిగా చెప్తున్న. రాజకీయాలకు అతీతంగా హుస్నాబాద్ ప్రాంతం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.24 గంటలు నియోజర్గ ప్రజలకు అందుబాటులో ఉంటాను, క్రైస్తవుల సమస్యలు, ఇబ్బందులను పరిష్కరించి వారి హక్కులను కాపాడుతాం' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, క్రైస్తవ మత పెద్దస్తులు, క్రైస్తవ సోదర సోదరీమణులు, తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్లకు క్రిస్మస్ కానుకలు అందజేసిన తాసిల్దార్, జెడ్పీటిసి



ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 23
(అక్షరం న్యూస్) శనివారం ఓదెల మండలం తాసిల్దార్ కార్యాలయంలో మండలంలోని క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రిస్టియన్స్ సోదరులకు ప్రభుత్వం పంపిణీ చేసిన దాదాపు 150 జతల దుస్తులను వివిధ గ్రామాలలో చర్చిలో మత పెద్దలకు శనివారం తాసిల్దార్ కార్యాలయంలో పంపిణీ చేసిన తాసిల్దార్ బి యాకన్నా మరియు జడ్పీటిసి గంట రాములు సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్రైస్తవ సోదరీ సోదరీమణులకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు ప్రపంచవ్యాప్తంగా క్రిస్టియన్ల ఆరాధ్య దైవమైన ఏసుక్రీస్తు జన్మదిన స్మరించుకునే వార్షిక పండుగ క్రిస్మస్ పండుగ అని అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి యాకన్న జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్ జడ్పీటిసి గంట రాముని తో పాటు క్రిస్టియన్ మత పెద్దలు పాల్గొన్నారు

## బగలాముఖి అమ్మవారిని దర్శించుకున్న కామారెడ్డి ఎమ్మెల్యే!!

**కాటిపల్లి వెంకటరమణారెడ్డి దంపతులు!!**



మెదక్ బ్యూరో/ శివ్వంపేట/ డిసెంబర్ 23 (అక్షరం న్యూస్) :
శివ్వంపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన భగలాముఖి శక్తిపీఠం దేవాలయమును కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. భగలాముఖి శక్తి పీఠం ఫౌండర్ చైర్మన్, ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై విజయం సాధించినందుకు చాలా సంతోషంగా ఉంది అనిఅన్నారు. అంతా ఆ బగలాముఖి అమ్మవారి దయ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా వైకుంఠ ఏకాదశి పోటెత్తిన భక్తులు

గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్23/అక్షరం న్యూస్:-మండల పరిధిలో జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మండలం ఉత్తనూర్ గ్రామంలో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని శ్రీశ్రీశ్రీ ధన్వంతరి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు జిల్లాలోని భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ అర్చకులు వైకుంఠ ఏకాదశి విశిష్టను భక్తులకు వివరిస్తున్నారు. స్వామివారి దర్శనం కోసం ఆలయ ఉత్తర ద్వారంలో వద్ద భక్తాదులు దర్శించుకుంటున్నారు.




## ప్రజా సమస్యలపై చర్చించే సభలో వ్యక్తిగత దుషణలేంటి..

**-మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ**

రాజన్న సిరిసిల్ల/స్టాపర్ డిసెంబర్ - (అక్షరం న్యూస్):
సిరిసిల్లకు రెండు సార్లు మంత్రిగా ప్రాతినిధ్యం వహించిన కేటీఆర్ ఏ సభకు హాజరు కాకపోవడం గమనార్హం అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రవీణ్ జే టోనీ అన్నారు. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చేసిన పనులకు సర్పంచులకు బిల్లులు ఇవ్వని చరిత్ర కేటీఆర్ ది అన్నారు. సర్పంచులకు ఇంత వరకు బిల్లులు ఇవ్వక పోవడం సిగ్గుచేటని, రాష్ట్రాన్ని బిఆర్ఎస్ నాయకులు ఏ విదంగా కొల్లగొట్టింది మా నేతలు బట్ట బయలు చేస్తున్నారని విమర్శించారు.
కేటీఆర్ పేరు చెప్పుకొని తన అనుచరులు.. పథకాల పై కమిషన్ దోచుకుని కోట్లకు పడగలు ఎత్తింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.
మీ అనుచరులు సంపందించుకోవచ్చు కానీ..సర్పంచుల కు బిల్లులు మాత్రం ఇవ్వరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలను చెప్పుకుందామంటే సర్పంచులకు సమయం ఇవ్వని ఘనత కేటీఆర్ ది, రెండు పర్యాయాలు జెడ్పీటీసీ గా గెలిచి ప్రజా సేవ చేసిన మంజుల లింగారెడ్డి మీద వ్యక్తిగత దూషణలు చేయడం హేయమైన చర్య అన్నారు. ప్రజల అభీష్టం మేరకు జెడ్పీటీసీ కాంగ్రెస్ లోకి చేరారని, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను మీ పార్టీలోకి గుజ్జుకున్న ఘనత మీది కాదా? అన్నారు.వాళ్లు కూడా రాజీనామా చేసి వచ్చారా చెప్పాలి-మీరు ఏ పార్టీ వారో గుర్తుంచుకోవాలన్నారు. మండలంలో అవినీతికి పాల్పడ్డ బీఆర్ఎస్ నేతల చిట్టా మొత్తం ఉందన్నారు. రోజు ఓఒక్కటి బయట పెట్టి ప్రజా క్షేత్రంలోనే శిక్షిస్తామని అన్నారు.ఈ నెల 28 తేదీ గ్యాస్ రూ.500సిలిండర్,పింఛన్ 4 వేలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు.ప్రజా సేవలో ఉండే ఏ పార్టీ నేతలకైన కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానం..దోపిడీ చేసి వస్తె అవసరం లేదన్నారు. కాంగ్రెస్ నాయకులపై అవాకులు పేలిన ఎవ్వరైనా సరే ప్రజా క్షేత్రంలో బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్,మండల నాయకులు శ్రీకాంత్ గౌడ్,పొన్నాల పరుశురాం, మునిగెల రాజు, బాలసాని శ్రీను,గడ్డం మదుకర్,నాగరాజు,భరత్, శ్యామ్ తదితరులున్నారు.

## తహసీల్ కార్యాలయాన్ని పర్శిలించిన ఎమ్మెల్యే కాంత రావు



మద్నూర్ /డిసెంబర్ 23(అక్షరం న్యూస్ - కామారెడ్డి )
డో%ూ%గ్లీ మండల తహసీల్ కార్యాలయాన్ని జుక్కల్ ఎమ్మెల్యే తోట కాంత రావు పర్శిలించారు. కార్యాలయంలో సిబ్బంది, తహసీల్దార్ లేకపోవడం తో మిగతా సిబ్బంది ద్వారా వారు విధులు ఎందుకు రాలేదు, విధులు ప్రతి రోజు ఎలా నిర్వహిస్తున్నారు. కార్యాలయ సిబ్బంది సమయ పాలన పాటించడం జరుగుతుందా లేదా అని అడగటం జరిగింది. సిబ్బంది యొక్క ప్రతి రోజు హాజరు పట్టిను పర్శిలించారు. కొందరు విధులకు రాకుండా సి. యల్. ఎందుకు వేయలేదని తెలిపారు. మొఘ గ్రామానికి చెందిన పరమేష్ పటేల్ కార్యాలయ సిబ్బంది పట్టా పాస్ బుక్ రెండు సార్లు రిజెక్ట్ చేయడం జరిగిందని ఎమ్మెల్యే కాంత రావు దృష్టికి తీసుకోవెళ్లారు. అక్కడ ఉన్నటువంటి సిబ్బందికి పనులను పెండింగ్ లో పెట్టకుండా పక్కడబందిగా పనులు సకాలంలో పూర్తి చేసి రైతులకు, పట్టపాస్ బుక్ వారికి కార్యాలయం నుండి సేవాలు అందించాలని తెలిపారు. ఇక నుంచి కార్యాలయ సిబ్బంది ప్రతి రోజు సమయ పాలన పాటించి విధులకు హాజరై మండల ప్రజలకు పనులు పూర్తి చేసి ఇవ్వాలని తెలిపారు. విధులకు డుమ్మాలు కొట్టె వారిని ఉపేక్షించేది లేదని శాఖపరమైనా వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) డిసెంబర్ 23 :**

రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని నిడిగొండ బస్టాండ్ సమీపంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వడ్లకొండ గ్రామానికి చెందిన రెడ్డబోయిన సిద్దయ్య జీడికంటి సిద్దులు, ఆలేరు మండలం శ్రీనివాసపురం కు చెందిన ఎవడబోయిన ముకుంద%శీ%, చౌడబోయిన నర్సయ్య, లు మండల కేంద్రంలో జరిగిన హమాలి యూనియన్ సమావేశానికి హాజరై తిరిగి ద్విచక్రంపై రఘునాథపల్లి నుండి జనగామ వెళుతున్న క్రమంలో నిడిగొండ బస్టాండ్ సమీప%శీ%కు రాగానే హనుమకొండ నుండి హైదరాబాద్ కు వెళుతున్న కారు వెనకాల నుండి రెండు బైక్ లో ఢీకొట్టడంతో బైక్ వెళ్తున్న వారికి తీవ్ర గాయాలు కాగా స్థానికులు గుర్తించి జరగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# వనదేవతల దర్శనంలో ప్రజలకు ఇబ్బందులు కలగకూడదు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



- ఆగ్రం పహాడ్ జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోండిలి
- నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టి మంచి పేరు వచ్చేలా సమన్వయంతో పని చేయండి
- ఆగ్రం పహాడ్ జాతర ఏర్పాట్ల సమీక్ష సమావేశంలో అధికారులకు విజ్ఞప్తి చేసిన పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి
- ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన అగ్రంపాడు గ్రామ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు
- సమ్మక్క సారమ్మ గద్దేలను దర్శించుకున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి
- మినీ మేడారం పిలువబడే ఆగ్రం పహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర

హనుమకొండ జిల్లా/ ఆత్మకూరు మండలం / పరకాల నియోజకవర్గం / అక్షరం న్యూస్ : మీనీ మేడారం ఏర్పాట్లపై శనివారం ఆత్మకూరు మండలం అగ్రంపాడు లోని శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద అన్ని శాఖల అధికారులతో శనివారం పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావే శానికి ముందుగా ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారిగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ని గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు అనంతరం సమ్మక్క సారమ్మ గద్దెలను దర్శించుకుని పూజలు నిర్వహించారు పూజారులు వారిని సత్కరించి సన్మానించారు.ఫిబ్రవరిలో జరిగే జాతరలో ప్రజలు ఇలాంటి ఇబ్బందులకు గురికాకుండా సౌకర్యాలు కల్పిస్తున్న తీరును శాఖల వారిగా అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నాడు. గత జాతరలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను తెలుసుకొని అవి తిరిగి పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలను సూచించారు.ఏ పనులకు ఎంత మొత్తం నిధులు అవసరం ఉంటాయో డి టి అర్ లు తయారుచేసి సంబంధిత పై అధికారులకు పంపాలని అవసరమైన నిధులను సమకూర్చేందుకు కలెక్టర్ వద్దకు వెళ్లి మంజూరు చేయిస్తామని అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరు చేస్తానని ఎమ్మెల్యే రేవుల ప్రకాష్ రెడ్డి హామీ ఇచ్చారు.అభివృద్ధి పనుల విషయంలో రాజీ పడకూడదని నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తిచేసి మంచి పేరు అధికారులు తెచ్చుకోవాలని కాంట్రాక్టు తీసుకున్న వారే పనులు పూర్తిచేసే బాధ్యతను తీసుకోవాలని సబ్ కాంట్రాక్టర్లు ఉంటే చర్యలు తీసుకుంటామని అధికారులను ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకెళతాం





- ప్రధాన సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారిస్తాం
- ప్రభుత్వ ఆలోచనలను అనుగుణంగా అధికారులు పని చేయాలి
- వారం రోజుల్లోనే మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం
- ఆరోగ్య శ్రీ పరిమితి పెంపును అమలు చేశాం
- 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తాం
- ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల బ్యూరో/ డిసెంబర్- 23(అక్షరం న్యూస్):

క్షేత్ర సమస్యల పై అవగాహన ఉన్న వ్యక్తిగా ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తెలిపారు.ౕప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పనిచేయాలని కోరారు.శనివారం సిరిసిల్ల ఐడిఓసి కాన్ఫరెన్స్ హల్ లో జెడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.ౕఈ సందర్భంగా జిల్లా గ్రామీణభివృద్ధి, విద్య, వైద్య ఆరోగ్యం, వ్యవసాయం, పంచాయితీ రాజ్, మిషన్ భగీరథ, సెస్, రహదారులు, భవనాలు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ విభాగాలు, ఇరిగేషన్ తదితర ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తమ ప్రగతి నివేదికను సభ్యుల ముందు ఉంచారు. సభ్యులు పలు అంశాలను లేవనెత్తగా వాటికి అధికారులు వివరణ ఇచ్చారు. ఎమ్మెల్యే గా గెలుపొందిన తర్వాత తొలిసారి ఆది శ్రీనివాస్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. సమావేశ అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ....దశాబ్దాలుగా ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తిగా జిల్లాలోని ఏ ఏ ప్రాంతాల్లో సమస్యలు ఉన్నాయో తనకు తెలుసునన్నారు. గతంలో తాను చందుర్తి జెడ్పిటిసి సభ్యుడిగా పనిచేసిన సమయంలో అనేక క్షేత్రస్థాయి సమస్యలను అప్పటి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రస్తావించి వాటి పరిష్కారానికి కృషి చేశానని అన్నారు. జెడ్పిటిసిలు, ఎంపీపీ లు తమ ప్రాంతంలోని సమస్యల పరిష్కారానికి సర్వసభ్య సమావేశాన్ని వేదికగా ఉపయోగించుకోనీ మిమ్మల్ని ఎన్నుకున్న ప్రజలు, ప్రాంత సమస్యలకు పరిష్కారం పొందాలన్నారు. ఏవైనా ముఖ్య సమస్యలు ఉంటే సర్వసభ్య సమావేశం పెట్టే వరకూ వేచి చూడకుండా , తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ప్రభుత్వ విప్ తెలిపారు. పల్లెలలో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందనీ, స్నేహపూర్వక వాతావరణంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేయాలి అన్నారు. ప్రభుత్వం కొలువుతీరిన

వారం రోజుల్లోనే మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు వంటి ప్రజోపయోగ కార్యక్రమాలను అమలు చేశామని చెప్పినా ఆయన 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం రెండ్లు కళ్ళలాగా ప్రభుత్వం భావిస్తున్నందున ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయిలో ప్రభావంతంగా అమలయ్యేలా జిల్లా అధికారులు కృషి చేయాలని ప్రభుత్వ విప్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణరాఘవ రెడ్డి మాట్లాడుతూ...జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సాధ్యమైనంత త్వరగా అధికారులు పరిష్కారం చూపాలన్నారు. మండలాలలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎంపీపీలు, జడ్పిటిసిలతో సహా స్థానిక ప్రజాప్రతినిధులకు అధికారులు తప్పనిసరిగా సమాచారం అందించాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై అలసత్వం చూడకుండా వెలువంటనే పరిష్కారం చూపాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ పూజారి గౌతమి, జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య,జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ గౌతమ్ రెడ్డి, ముస్తాబాద్ జడ్పిటిసి నరసయ్య, వీర్నపల్లి జడ్పిటిసి కళావతి, ఎల్లారెడ్డి పెట్ జడ్పీటిసి చీటీ లక్ష్మణ రావు, తంగాలపల్లి జడ్పిటిసి పూర్మాని మంజుల లింగారెడ్డి, గంభిరావు పెట్ జడ్పిటిసి కొమిరిశెట్టి విజయ లక్ష్మన్, బోయినిపల్లి జడ్పీటిసి కత్తెరపాక ఉమకొండయ్య, వేములవాడ రూరల్ జడ్పిటిసి వాణి, చందుర్తి జెడ్పిటిసి కుమార్, వేములవాడ అర్బన్ జడ్పీటిసి మ్యాకల రవి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, అహ్మద్, మరియు ఎంపిపిలు జనగామ శరత్ రావు, చంద్రయ్య గౌడ్, పిల్లి రేణుక కిషన్, పడిగేల మానసరాజు, కరుణ, భూల సంతోష్, బండ మల్లేశం, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నూతన వధువు వరుడిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే కాంత రావు

మద్నూర్ / డిసెంబర్ 23(అక్షరం న్యూస్ -కామారెడ్డి )

డో%వా%గ్లీ మండలం మొఘ గ్రామానికి చెందిన ఇరప్ప పటేల్, ఉప సర్పంచ్ నాగనాథ్ పటేల్ ఇంటికి జుక్కల్ ఎమ్మెల్యే తోట కాంత రావు మర్యాద పూర్వకంగా కలువడం జరిగింది. ఇరప్ప పటేల్ రెండవ కుమారుడు గంగాధర్ సౌందర్య (వధువు వరువులను ) ఎమ్మెల్యే కాంత రావు ఆశీర్వాదలు అందించారు. పెళ్లి రోజున ఎమ్మెల్యే కు అసెంబ్లీ ఉండటం తో పెళ్ళికి హాజరు కాకపోవడం తో ప్రత్యకంగా మొఘ గ్రామానికి వచ్చి పెళ్లి జంటను ఆశీర్వాదం అందించారు. ఇంటికి వచ్చిన ఎమ్మెల్యే కాంత రావు కుటుంబ సభ్యులు శాలువా, పుష్పగుచ్ఛం అందించి వారికి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే కాంత రావు వెంబడి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేష్ పటేల్, ఉప సర్పంచ్ నాగనాథ్ ఉన్నారు.






## బీఆర్ఎస్ పార్టీ విలీన గ్రామాలకు అన్యాయం చేశారు ?

- 9 ప్యాకేజీ పై కేటీఆర్ ది సవతి తల్లి ప్రేమ

రాజన్న సిరిసిల్ల బ్యూరో/డిసెంబర్-23 (అక్షరం న్యూస్):

కేటీఆర్ సిరిసిల్ల ప్రజలకు చేసిన ద్రోహానికి క్షమాపణ చెప్పాలంటూ.. కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి పాత్రికేయ సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేకే మాట్లాడుతూ సిరిసిల్లకు ఆనుకుని ఉన్న ఏడు గ్రామాలను కేటీఆర్ తన రియల్ ఎస్టేట్ మాఫియాను పెంపొందించుకునేందుకు బలవంతంగా సిరిసిల్ల మున్సిపల్ లో విలీనం చేశాడని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో విలీన గ్రామాలను తిరిగి గ్రామపంచాయతీలుగా మార్చేందుకు కాంగ్రెస్ కృషి చేస్తానని హామీ ఇచ్చిందని తెలిపారు. ఈ క్రమంలో మాజీ మంత్రి కేటీఆర్ ఆగమేఘాల మీద సిరిసిల్లకు వచ్చి మున్సిపల్ నుండి తీర్మానం చేస్తే ఆ తీర్మానానికి కట్టుబడి ఉంటాను అనడం హాస్యాస్పదమని అన్నారు. విలీన గ్రామాల్లో రోడ్డు వైడింగ్ పనుల్లో తమ గృహాలు పోతున్నాయని ఇద్దరు ఆత్మహత్య గురయ్యారని, వారి ఆత్మహత్యకు బాధ్యత కేటీఆర్ వహించాలని అన్నారు. గ్రామ పంచాయతీల్లో పనికి ఆహార పథకం వంటి పనులు ఉంటాయని గత నాలుగు సంవత్సరాల కాలంగా విలీన గ్రామాల ప్రజలు పనికి ఆహార పథకానికి దూరమయ్యారని అన్నారు. రియల్ ఎస్టేట్ మాఫియా విలీన గ్రామాల్లో తిష్ట వేసుకుని కూర్చుని, అమాయక రైతుల భూములను తక్కువ రేటుకు అర్జించి భారీ ఎత్తున నగదు కొల్లగొట్టుకున్నారని అన్నారు. అంతేకాకుండా కేటీఆర్ సిరిసిల్లకు చెందిన వ్యక్తి కాకపోవడం వల్లే ఇక్కడి ప్రజల పై సవతి తల్లి ప్రేమ వలక బోసాడని అన్నారు. దానికి ఉదాహరణ, టెన్త్ ప్యాకేజ్ 11 ప్యాకేజ్ పనులు ఆగమేఘాల మీద జరిగిపోతే, నైన్త్ ప్యాకేజీ పనులు సైతం ఆలస్యం అయ్యాయని అప్పర్ మానేరుకు రావలసిన వాటా నీళు ్ళ రాలేదని అన్నారు. ఇలాంటి చర్యలు సిరిసిల్లలో ఇంకా ఎన్నో ఉన్నాయని సిరిసిల్ల ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అప్పర్ మానేరు రావలసిన నీటిని తరలించి 13000ఎకరాల వ్యవసాయ భూమిని సస్యశ్యామలం చేయబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగుల సత్యనారాయణ, కాముని వనిత, చొప్పదండి ప్రకాష్, ఆకునూరి బాలరాజు, గడ్డం నర్సయ్య, సూర దేవరాజు, వెలుముల స్వరూప, వైద్య శివప్రసాద్, మ్యాన ప్రసాద్, సామల దాస్, అన్నల్ దాస్ భాను, రఫీక్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ దంపతులు...

మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 23/అక్షరం న్యూస్:-కేసముద్రం మండలం అమీనాపురం గ్రామంలో ఉన్న శ్రీ భూనీల సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శనివారం ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు.ఈ మేరకు మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ నేపథ్యంలో దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి వేదమంత్రాలతో ఆశీర్వదించారు.అనంతరం కేసముద్రం విలేజ్ లోని బొడ్రాయి,లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు.రైతు వేదికలో నిర్వహించిన క్రిస్మస్ దుస్తుల పంపిణీ,ప్రేమ విందు కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ పాల్గొని క్రైస్తవులకు దుస్తులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు,డీసీసీ సభ్యుడు దస్రు నాయక్, ఉపాధ్యక్షుడు వూకంటి సారంగ రెడ్డి,ఎంపీటీసీ అంబటి లక్ష్మి,కల్వల గ్రామ సర్పంచ్ గంట సంజీవ రెడ్డి,డీసీసీ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు దామరకొండ ప్రవీణ్ కుమార్,గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మి గౌడ్,బేరువాడ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య,దన్నసరి ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, కేసముద్రం యూత్ అధ్యక్షుడు మహేందర్, గాంధీనగర్ యువజన నాయకుడు భూక్య రాంచంద్రు నాయక్,వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు వొలం మురళి,ప్రధాన కార్యదర్శి బచ్చు పరమేశ్వర్,కోశాధికారి కోయాగురి యాకుబ్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,భక్తులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## రామయ్యకు రూ.45 లక్షల విలువ గల 109 బంగారు తులసి పత్రాల వితరణ



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /డిసెంబర్ 23/ అక్షరం న్యూస్ : భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారికి కోయంబత్తూర్ పట్టణానికి చెందిన బాలాజీ, శారద దంపతులు రూ.45 లక్షల విలువ గల 109 బంగారు తులసి పత్రాలను సమర్పించారు. వీటిని స్వామివారికి నిర్వహించే తులశార్చన సేవలో వాడనున్నారు.

### భద్రాద్రిలో రాపత్తు సేవలు ప్రారంభం

భద్రాచలం శ్రీసీతా రామ చంద్ర స్వామి వారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా శుక్రవారం తో పగల్ పత్తు ఉత్సవాలు ముగిశాయి. శనివారం నుండి రాపత్తు ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఇవి 2024 జనవరి 2 వ తేదీ వరకు నిర్వహిస్తారు. మొదటి రోజు శనివారం రామయ్య రాపత్తు ఉత్సవాలలో భాగంగా శ్రీరామ రక్షా మండపం, (డీఎస్పీ బంగళా) లో రామయ్యకు పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాపత్తు సేవను పురస్కరించుకొని ఏ ఎస్పీ పరితోష్ పంకజ్, సీఐ నాగరాజు రెడ్డి, ఎస్ఐ పీవీఎన్ రావు తో పాటు సిబ్బంది పోలీస్ యూనిఫామ్ బదులు సాంప్రదాయ వస్త్రాలలో దర్శనం ఇచ్చారు.

# భద్రాద్రిలో వైభవంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవం

- ఉత్తర ద్వారంలో భద్రాద్రి రామయ్య దర్శనం.
- వైకుంఠ రాముడిగా భక్తులకు అనుగ్రహం.
- రామనామంతో మారుమోగిన భద్రాద్రి.
- తిలకించి తరించిన భక్తజనం.
- గరుడ వాహనంపై రామయ్య విహారం.

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 23/ అక్షరం న్యూస్ : శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా రామయ్య ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు జై శ్రీరామ్... జై జై శ్రీరామ్ అంటూ జయ జయధ్వానాలు చేశారు. వేదపండితులు ముక్కోటి విశిష్టతను వివరించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీవీఐపీ, వీఐపీ సెక్టార్ లతో పాటు ఇతర సెక్టార్లలోని భక్తులు వేడుకను తిలకించారు. స్థానాచార్యులు భక్తులకు ముక్కోటి ఏకాదశి విశిష్టతను వివరించారు. అర్చకులు 108 ఒత్తులతో వెలిగించిన హారతినికి భక్తులు అందుకున్నారు. ఉత్తర ద్వారం ద్వారా దర్శనం తర్వాత ఉత్సవ మూర్తులను మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్ని ఏర్పాట్లు చేశారు. ఎప్పటికప్పుడు యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ప్రతి సెక్టార్ లో ఏర్పాట్లు పర్యవేక్షణ కు జిల్లా అధికారులను, లైజన్ అధికారులను నియమించారు. బందోబస్తు ఏర్పాట్లును ఎస్పీ డాక్టర్ వినీత్ పర్యవేక్షించారు. వేడుకలకు ఉప ముఖ్యమంత్రి సతీమణి మల్లు నందిని బట్టి విక్రమార్క, భద్రాచలం, పినపాక, ఇల్లందు, అశ్వారావుపేట శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్ రావు, పాయం



వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, ఖమ్మం కలెక్టర్ వి పి గౌతం దంపతులు, ఐటిడిఎ పిఓ ప్రతీక్ జైన్ దంపతులు, అదనపు కలెక్టర్లు డాక్టర్ రాంబాబు, మధుసూదన్ రాజు, ఎఎస్పీ పంకజ్ పరితోష్, దేవస్థానం ఈ ఓ రమాదేవి తదితరులు హాజరయ్యారు.గరుడ వాహనరూపుడైన రామచంద్రుడు భక్తులకు శ్రీమహావిష్ణువు అలంకారంలో దర్శనమిచ్చారు. అర్చ కులు స్వామివారికి విశేష ఆరాధన, శ్రీరామ పదాక్షరీ మంత్ర సంపుటిత అష్టోత్తర శతనామార్చన, చతుర్వే చాలు, గరుడ ప్రబంధాలు, ఇతిహాసాలు, శరణాగతి గజ్జగరుడ దండం, భక్తరామదాసు రచించిన దాశరథి శతకాన్ని పఠించారు. వైకుంఠ రాముడికి అష్టోత్తర శత హారతినిచ్చారు. భక్తరామదాసు కాలం నుంచి వస్తున్న సంప్రదాయం ప్రకారం భద్రాచలం తహసీల్దార్ శ్రీని వాస్ మూలవరులకు స్నపనం నిర్వహించారు.ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చిన అనంతరం వైకుంఠరాముడు తిరువీధి సేవకు తరలివెళ్లారు. చలువ చప్పర వాహనంపై పెరియాళ్వార్, నమ్మాళ్వార్, మరో వాహనంపై అందా కమ్మ వారు, హనుమత్ వాహనంపై లక్ష్మణస్వామి, గజవాహనంపై సీతమ్మ వారు, గరుడ వాహనంపై శ్రీరామచంద్రమూర్తుల తిరువీధి సేవ సాగింది. మేళతాళాలు, భాజా భజంత్రీలు, వేదమం త్రోచ్చారణ మధ్య శోభాయమానంగా సాగింది. రాపత్తు ఉత్సవాలు ప్రారంభం.

### వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు విజయవంతం: జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల.

అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం విజయవంత కావడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల హర్షం వ్యక్తం చేశారు. సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వహించామని చెప్పారు. ఈ సందర్భంగా ఉత్సవాలు నిర్వహణలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన భక్తులకు, పాత్రికేయులకు ధన్యవాదాలు తెలిపారు.



## గురుకులం ఐదో తరగతి ప్రవేశాల పోస్టర్ ఆవిష్కరించిన ఐటీడీఏ పీవో

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /డిసెంబర్ 23 /అక్షరం న్యూస్ : తెలంగాణ సెట్ ఫిఫ్త్ క్లాస్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు జనరల్ గురుకుల ప్రవేశాల పోస్టర్ ను భద్రాచలం ఐటీడీ ప్రాజెక్టు అధికారి శ్రీ ప్రతీక్ జైన్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ...ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశానికై ఫిబ్రవరి 11 న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. జనవరి 6వ తేదీలోగా ఆన్లైన్లో తమ దరఖాస్తులు సమర్పించుకోవాలని పిఓ సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో జనరల్ శ్రీ హెచ్ డేవిడ్ రాజ్, గిరిజన గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి టీ వి రాజ్, భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు, కృష్ణ సాగర్ లెక్చరర్ వై.గామయ్య, అధ్యాపకులు టీచర్లు తదితరులు పాల్గొన్నారు



## గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్ పంపిణీ

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /డిసెంబర్ 23/ అక్షరం న్యూస్ : గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 60 ఆశ్రమ పాఠశాలలు ,వసతి గృహాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు ఈ గ్రేడ్ సాధించిన పిల్లలను దృష్టిలో పెట్టుకొని అత్యుత్తమ ర్యాంకులతో పాస్ అయ్యే విధంగా ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్ రూపొందించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. శనివారం నాడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు నిష్ణాతులైన ఉపాధ్యాయులచే రూపొందించిన సబ్జెక్టు టెక్స్ట్ బుక్కులను తన చాంబర్లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో, వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల నైపుణ్యాలను వెలికి తీసి పదవ తరగతిలో అత్యుత్తమ ర్యాంకులతో పాస్ అయ్యే విధంగా ఈ సబ్జెక్టు బుక్కులను రూపొందించడం జరిగిందని సంబంధిత హెచ్ఎంలు , వార్డెన్లు , తమ పరిధిలోని పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని ,విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి ఈ సబ్జెక్టు బుక్కులను చదివే విధంగా కృషి చేయాలని, ఏమాత్రం అశ్రద్ధ చేసిన సంబంధిత ఉపాధ్యాయులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా ఈ గ్రేడ్ సాధించిన విద్యార్థిని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ,అందుకు సంబంధిత డి డి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని , ఏసీఎంఓ, ఏటీడీవో, పర్యవేక్షణ చాలా పగటిబందిగా ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన పదవ తరగతి పరీక్షలలో గ్రేడ్ పడిపోయే ప్రమాదం ఉన్నందున, ఇప్పటినుండే స్టడీ అనేది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని విద్యార్థిని , విద్యార్థులకు సబ్జెక్టు టీచర్లు పాఠాలు బోధించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణమ్మ ,ఏసీ ఎంవో రమణయ్య , ఏటిడిఓ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కృష్ణ దేవాలయంకు 60,000 విలువ గల వెండి కిరీటం బహుకరణ

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 23/ అక్షరం న్యూస్ : కల్యాణ మండపం రోడ్డు లో వేంచేసియున్న శ్రీ కృష్ణ దేవాలయం లోని స్వామి వారి కి హైదరాబాద్ వాస్తవ్యులు ఉదిత్ మంకర వెంకటనాగదీప్తి దంపతులు వెండికిరీటం వితరణ చేసారు.ముక్కోటి ఏకాదశి పర్వదినం రోజున కమిటీ వారి కి అప్పచెప్పి , అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలు తో పూజించి స్వామి వారి కి కిరీటదారణ చేసారు.వెండికిరీటం 800%స్త్రతీఘఎం% విలువ 60000. ఆలయ అర్చకులు లక్ష్మి నరసింహ చార్యులు.చెన్నక్రిష్ణమాచార్యులు కమిటి సభ్యులు కనకరాజు మిగతావారు అందరూ పాల్గొన్నారు.. ఆలయ అర్చకులు లక్ష్మి నరసింహ చార్యులు.చెన్నక్రిష్ణమాచార్యులు కమిటి సభ్యులు కనకరాజు మిగతావారు అందరూ పాల్గొన్నారు.

## కల్పవృక్ష నారసింహ దర్శనం కొరకు బారులు తీరిన భక్తులు....

- రామయ్య దర్శనంతోపాటు కల్పవృక్ష నారసింహ స్వామిని దర్శనం చేసుకున్న భక్తులు....
- 750 ఏళ్ళ నాటి సాలగ్రామ దర్శనం కొరకు పోటెత్తిన భక్తులు....



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /డిసెంబర్ 23 /అక్షరం న్యూస్ : భద్రాద్రి దివ్య క్షేత్రంలో కొలువైన గో గోవింద కల్ప వృక్ష నరసింహసాల గ్రామ ఆశ్రమంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను పురస్కరించుకొని గోవిందుని దర్శనం కొరకు సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఎంతో మంది భక్తులు కల్పవృక్ష నారసింహ సాలగ్రామ మూర్తిని దర్శనం చేసుకోవడం జరిగినది. ఎన్నడూ లేని రీతిలో సుదూర ప్రాంతాల నుండి అశేష భక్తజనం రావడంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయడం జరిగినది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డా.కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ రాఘవునితో పాటుగా నారసింహున్ని దర్శనం చేసుకుని భక్తజనులు పులకించిపోయారని సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఎంతోమందికి సంస్థ ఆధ్వర్యంలో వసతి భోజన సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు అలానే ఈరోజు ఉదయం వైకుంఠ ద్వార దర్శన భాగ్యాన్ని భక్తులకు కల్పించడం మా భాగ్యమని, ఇంతమందికి సేవ చేసుకునే అదృష్టాన్ని కల్పించిన దేవదేవుడు ఆ లక్ష్మీనారసింహుని ఆశీస్సులు సంపూర్ణంగా ప్రతి ఒక్కరికి కలగాలనిఅన్నారు. నూజివీడు, గుంటూరు నుండి వచ్చిన కోలాట భజన బృందాల వారితో ప్రాంగణమంతా రామనామంతో మారుమ్రోగిపోయింది.ఎంతో మంది భక్తులు భజనలు కీర్తనలతో రామయ్య తండ్రి ని వేడుకుంటూ ముక్కోటి వేడుకలు నిర్వహించడం జరిగినది.భక్తులకు, యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నృసింహ సేవా వాహిని సభ్యులు వాలంటీర్లు గా సేవలను అందించి రామయ్య సేవలో పాల్గొనడం జరిగినది.

## నూతన ఎస్ఐగా వంశీధర్ బాధ్యతల స్వీకరణ...



మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 23/అక్షరం న్యూస్:-కేసముద్రం మండల నూతన ఎస్ఐగా వంశీధర్ శనివారం నాడు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు,జూదం,అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని ప్రముఖులు నూతన ఎస్సై శశిధరకు స్వాగతం పలికారు.ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ కోగిల తిరుపతి ఐటి కోర్ మహబూబాబాద్ కు బదిలీపై వెళ్లారు

## గుర్తింపు సంఘాల నాయకుల ఆస్తుల వివరాలుపై సిబిఐ చే విచారణ జరిపించాలి





### కామ్రేడ్ ఎస్ వీరయ్య అఖిలభారత సీఐటీయూ ఉపాధ్యక్షులు

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 23/అక్షరం న్యూస్:

జీడీకే 11ఇంక్లైన్ లో బ్రాంచి ఉపాధ్యక్షులు ఆరేపల్లి రాజమౌళి అధ్యక్షతన సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 5 గంటలకు 7 గంటలకు 9గంటలకు,మధ్యాహ్నం మూడు గంటలకు,గేట్ మీటింగ్ నిర్వహించారు.ఈ గేట్ మీటింగ్లో ముఖ్య అతిధిగా సీఐటీయూ అఖిలభారత ఉపాధ్యక్షుయలు ఎస్ వీరయ్య,సింగరేణి కాలరిస్ ఎంప్లయస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి గారు పాల్గొన్నారు. వేలాది మంది యువ కార్మికులను చైతన్య పరచడానికి వేజ్ బోర్డు అంశాలు బుక్ రూపం లో ముద్రించి కార్మికులకు అందించడం జరిగిందని అన్నారు.కార్మికులను చైతన్య పరిచి చైతన్యమైన తీర్పు కోరుకుంటమే గాని కార్మికులని ప్రలోభాలకు గురిచేసి అవిజ్ఞానం వైపు నడిపించమని తెలియజేసారు.వీరయ్య మాట్లాడుతూ ఇప్పటివరకు గుర్తింపు సంగంగా ఉండి ఆది నాయకత్వంలో ఉండి కోట్ల రూపాయలు సంపాందించిన నాయకులపైసిబిఐ విచారణ జరిపించి ఏ విదంగా కోట్ల రూపాయలు సంపాదించారో కార్మికులకు తెలియజేయాలి అన్నారు. లోపభైష్టమైన మందులు సింగరేణి ఆసుపత్రిలో కార్మికులకు ఇస్తూ లేని రోగాలను కార్మిలను గురి చేస్తున్నారని అన్నారు.సీఐటీయూ గెలిచిన తర్వాత ఆసుపత్రి వ్యవస్థ పూర్తిగా ప్రక్షాళన చేసి నాణ్యమైన వైద్య పరికరాలను,మందులను అందించడానికి పోరాటం చేస్తాం అని చెప్పారు.27 వ తేదీన బ్యాలెట్ పేపర్లో 5వ నెంబర్ మీద ఉన్న ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో కార్మిక వర్గాన్ని గెలిపించాలని సీఐటీయూ గెలుపు కార్మికుల గెలుపు అని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కుమారస్వామి,జిల్లా ఉపాధ్యక్షులు నామని భిక్షపతి గారు, రామగుండం1,ఏరియా బ్రాంచ్ ఉపాధ్యక్షులు అసరి మహేష్,అరెపల్లి రాజమౌళి, గజేంద్ర, రఘువరన్,మల్లేష్,బుగ్గరం శ్రీనివాస్,సురేష్, సాయికృష్ణ,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పదేళ్లుగా హనుమాన్ చాలీసా పారాయణం



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 23/ అక్షరం న్యూస్ :**

పట్టణంలోని కూనవరం రోడ్డులో గల సాక్షి గణపతి వీధిలో మహిళలు గత పది సంవత్సరాలుగా హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తున్నారు. ముక్కోటి ఏకాదశి కి ముందు 41 రోజులపాటు హనుమాన్ చాలీసా పారాయణం చేసి ముక్కోటి ఏకాదశి రోజు పూర్తి చేస్తున్నారు. ఈరోజు 41 రోజులు పూర్తిగా అవడంతో కాలనీలోని మహిళలంతా వివిధ రకాలు ప్రసాదాలు తయారుచేసి స్వామివారికి నివేదన చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోవిడ్ 19 నియంత్రణకు జాగ్రత్తలు పాటించాలి

**- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. ప్రమోద్ కుమార్**



**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -23 అక్షరం న్యూస్:** కోవిడ్ 19 నియంత్రణకు ప్రజలంతా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, ప్రభుత్వ యంత్రాంగం తరపున అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి సన్నద్ధంగా ఉన్నామని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో కోవిడ్-19 నియంత్రణకు అన్ని ఏర్పాట్లు చేశామని, తగినన్ని మందులు, నిర్ధారణ కిట్లు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల యందు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల యందు ఏర్పాటు చేశామని, జిల్లా ఆరోగ్య యంత్రాంగం సంసిద్ధంగా ఉన్నదని తెలిపారు. ప్రజలు భయపడవలసిన అవసరం లేదని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జ్వరం, దగ్గు, శరీరం బలహీనంగా, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉన్నవారు, కోవిడ్ అనుమానిత లక్షణాలుగా భావించి, దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సంప్రదించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. వ్యాది నిర్ధారణ అయిన వారి యొక్క శాంపిళ్ళను జినోమ్ సిక్వెన్సి టెస్టుకు గాంధీ ఆసుపత్రి, హైదరాబాద్ కు పంపించి, ఆ రిపోర్ట్స్ ఆధారంగా తగిన చికిత్స అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రస్తుతం పండుగల సీజన్ కావున ప్రజలు కోవిడ్-19 వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సమావేశాలకు, సమూహాలకు దూరంగా ఉండాలని, సామాజిక దూరం పాటించాలని, మాస్కులు ధరించడం, తరచూగా చేతులను సబ్బుతో కానీ శానిటైజర్ తో శుభ్రపరచుకోవాలని అన్నారు. కోవిడ్ లక్షణాలు ఉన్నవారు భౌతిక దూరం పాటిస్తూ, మాస్కులు ధరించాలని, నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గాయత్రి విద్యాసంస్థల నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 23 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రీ విద్యాసంస్థలకు చెందిన నూతన సంవత్సర 2024 ఆంగ్ల క్యాలెండర్ ను పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణారావు చేతుల మీదుగా శనివారం రోజున ఆవిష్కరించడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి మనిషి ఎదుగుదలకు కాలసూచిక అవసరమని ఈ నూతన సంవత్సరంలో పెద్దపల్లి జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో గాయత్రీ విద్యా సంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మినుపాల ప్రకాష్ రావు కజ్జపు భగవాన్ మంచాల సతీష్ జావిద్ మధు ముత్యాల లింగమూర్తి కే రమణ రెడ్డి మరియు ఆర్.భాస్కర్ పాల్గొన్నారు.


## రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని పొలాలకు వెళ్లిన విద్యార్థులు




**జ్యోతి నగర్ డిసెంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** అంతర్జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ఎన్ టి పి సి అన్నపూర్ణ కాలనీలోని విశ్వ భారతి విద్యార్థినీ విద్యార్థులు టీచర్స్ శనివారం సమీప గ్రామాలకు తరలి వెళ్లారు. గ్రామాల్లోని పొలాల్లోకి వెళ్లి రైతులు చేస్తున్న వ్యవసాయ విధానము, పంట విధానాలు తెలుసుకొని రైతులను అభినందించి వారిని శాలువాలతో సత్కరించారు ఈ సందర్భంగా క్లాస్ టీచర్ సరస్వతి మేడం, కోఆర్డినేటర్ సునీత మేడం, పి ఈ టిలింగారెడ్డి ని విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులను ఉపాధ్యాయులను రైతులను అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీ నేర్పిస్తుంది.

**- క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.**
**- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.**



**హనుమకొండ/ పరకాల/ డిసెంబర్ 23,అక్షరం న్యూస్:** పరకాల, దామెర, నడికూడ, ఆత్మకూర్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు శనివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పంపిణీ చేశారు. పరకాల మండలం నుండి 11మందికి, దామెర మండలం నుండి ముగ్గురికి , ఆత్మకూరు మండలం నుండి 16 మంది, నడికూడ మండలం నుండి 16 లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకుతున్నదని, ప్రజల ఆశీస్సులతో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని కాపాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం ఖర్చు పెట్టడం జరుగుతుందని అన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని వంద రోజులలో అమలు చేస్తామని అన్నారు.ప్రతి నిరుపేద కుటుంబానికి చెందిన ఆడపిల్లల పెళ్లికి ముందే లక్ష రూపాయలతో పాటు తులం బంగారం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని పెళ్లికి ముందే అధికారులకు దరఖాస్తు పెట్టుకుని లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎంపీపీలు, జడ్పిటిసిలు, సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ కానుకల పంపిణీ

**- హాజరైన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 23 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఎంబి గార్డెన్స్ క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని నిరుపేద క్రైస్తవులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే నూతన దుస్తులను పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమణులకు ముందస్తుగా క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. క్రైస్తవ మతానికి తెలంగాణ ప్రభుత్వం, పెద్దపల్లి శాసన సభ్యునిగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి మధు మోహన్, జిల్లా మైనారిటీ అధికారి మేహరజ్, తహాశీల్దార్లు స్వర్ణ, రవీందర్ రెడ్డి, యాకయ్య, భషీర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నవీన్ రావు , మినుపాల స్వరూప ప్రకాశ్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, వంగల తిరుపతి రెడ్డి, బండారు రామ్మూర్తి, నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, తూముల సుభాష్‌రావు, ఎరుకల రమేష్, సుద్దమల్ల అమ్రేష్, శ్రీకాంత్, రవి ,బొడ్డుపల్లి శ్రీనివాస్, సర్వర్ పాష, కొమ్ము శ్రీనివాస్, కరేంగుల రమేశ్,కడార్ల శ్రీనివాస్, కట్కూరి సుధాకర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులతో కిక్కిరిసిన ఆర్టీసీ ప్రాంగణం

**- ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంతో తీవ్ర ఇబ్బందులు పడ్డ యాత్రికులు**



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /డిసెంబర్ 23 /అక్షరం న్యూస్ :** ఇప్పటికే మహాలక్ష్మి పథకంతో తక్కువ దూరాలు కూడా ఎక్కువ శాతం మహిళలు ఆర్టీసీ బస్సులనే ఆశ్రయిస్తున్న నేపథ్యంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా భద్రాచలానికి విచ్చేసిన యాత్రికుల సంఖ్య గణనీయంగా ఉండడంతో ఆర్టీసీ బస్సు ప్రాగణం యాత్రికులతో ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. యాత్రికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యం వ్యవహరించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వచ్చి పోయే ప్రతి బస్సు వెంబటి మగ ఆడ చిన్న పెద్ద తేడా లేకుండా ఎక్కే ప్రయత్నం చేస్తూ ప్రత్యక్ష నరకాన్ని అనుభవించారు. ఆర్టీసీ అధికారుల తీరుపట్ల ప్రయాణికులు బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. మహాలక్ష్మి పథకం అమలైన నాటి నుండి ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ముక్కోటి వంటి ప్రత్యేక ఉత్సవాల సందర్భంగా కూడా భద్రాచలంలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయకపోవడం దుర్మార్గమైన చర్య అని ప్రయాణికులు ఆర్టీసీ అధికారులతో వాగ్వాదానికి దిగారు. గత నాలుగు రోజులు నుండి చలి తీవ్రత పెరగడంతో చిన్నపిల్లలు వృద్ధులు ఆర్టీసీ బస్టాండ్ లోని పడిగాపులు కాయడం తో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

## సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి...



**మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 23/అక్షరం న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్,సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ని ధర్మన్న భవన్లో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించిందన్నారు. చారిత్రాత్మక చరిత్ర కలిగిన ఉద్యమ పార్టీ సిపిఐ అని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం అశేష త్యాగాలు చేసిన చరిత్ర పార్టీకి ఉందన్నారు. దున్నే వారికే భూమి కావాలి అనే నినాదంతో లక్షలాది ఎకరాలను పేద ప్రజలకు పంచిన ఘనత సిపిఐకే దక్కుతుందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. సూర్యుడు తూర్పున ఉదయించినంత కాలం,మనిషి రక్తం ఎరుపుగా ఉన్నంతకాలం కమ్యూనిజం బతికే ఉంటుందన్నారు. దోపిడి వ్యవస్థను అంతం చేసి సమసమాజ స్థాపనే లక్ష్యంగా సిపిఐ పోరాటం చేస్తుందన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం వీరోచిత పోరాటం చేసి, 3000 గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనత చరిత్ర సిపిఐ ది అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల ఉద్యమాలను నిర్వహిస్తుందన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ మతం పేరుతో విధ్వంసం సృష్టిస్తుందన్నారు. పెట్టుబడిదారులకు,కార్పొరేట్ సంస్థలకు బిజెపి సర్కార్ అనుకూలంగా ఉంటూ ప్రజా సంపద అయిన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ దోపిడి వర్గాలకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలను విపరీతంగా పెంచడం వలన నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, పేద,బడుగు,బలహీన వర్గాల చెందిన ప్రజలను కేంద్ర ప్రభుత్వం నిలువు దోపిడి చేస్తుందని అన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో విపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే అని అన్నారు. తక్షణమే సస్పెండ్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమరశీల ఉద్యమాలను నిర్మిస్తామని తెలిపారు. సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి కార్యకర్త ఇంటిపై సిపిఐ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కాసు సాయిచరణ్,దాసరి లింగస్వామి,చొప్పరి శరత్ తదితరులు పాల్గొన్నారు....

## రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఏసీపి





**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) డిసెంబర్ 23 :** ప్రజలకు పోలీసు వ్యవస్థ పై నమ్మకం కలిగేలా పోలీసులు వ్యవహరించాలని స్టేషన్ ఘనపూర్ ఏసిపి ఎస్ శ్రీనివాసరావు అన్నారు. శనివారం సాయంత్రం రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఏసీపీ పోలీస్ స్టేషన్ లో ని రికార్డులనుపరిశీలించి, పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ చాగర్ల రఘుపతిని అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఏసీపీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల పట్ల త్వరతగతిన ప్రజలకు న్యాయం జరిగేలా చేసి పోలీస్ వ్యవస్థపై పూర్తి నమ్మకం కలిగిం చేలా చేయాలనీ ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాస్, నర్సయ్య,వేణు, నవీన్, వీరేందర్ పాల్గొన్నారు.

## నోబెల్ స్కూల్ విద్యార్థులు వ్యవసాయ క్షేత్ర పర్యటన

- పంటల సాగు పై అవగాహన



**పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 23 అక్షరం న్యూస్:** రైతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రోజు మండలంలోని పెద్దకాల్వ గ్రామంలో గల నోబెల్ స్కూల్ విద్యార్థుకు వ్యవసాయ క్షేత్ర పర్యటన చేపట్టారు. ఇందులో భాగంగా భాగంగా రైతుల విలువ ,ఆహారాన్ని సమకూర్చడంలో వారుపడే శ్రమ..మున్నగు అంశాలపట్ల అవగాహనతో పాటు,ఆహారం దుర్వినియోగం చేయకూడదు అనే అంశాలను పిల్లలకి తెలియచెప్పటం జరిగింది.

## ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కని కలిసిన వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ పెరుమాండ్ల రామకృష్ణ



**వరంగల్ జిల్లా /హైదరాబాద్ /అక్షరం న్యూస్ :**వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కనీ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.
రామకృష్ణ మాట్లాడుతూ మధిర నియోజకవర్గం నుండి బట్టి విక్రమార్క ఎమ్మెల్యేగా గెలుపొంది ఉప ముఖ్యమంత్రి గ బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషకరమని బట్టి విక్రమార్క కష్టపడే తత్వం గలవాడు కాబట్టే ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించారు అని ఇక నుండి తెలంగాణలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని రైతులకు కరెంటు కోతలు తప్పుతాయని అన్నారు.
పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన కొన్ని విషయాలని వరంగల్ ఎంపీ ఆస్పరెంట్ రామకృష్ణ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామకృష్ణతోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు వరంగల్ కార్యకర్తలు మహేష్, సాంబయ్య, మహేందర్, కిరణ్, మధులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు దయతో అందరూ చల్లగా ఉండాలి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/డిసెంబర్ 23 సుజాతనగర్ మండలం న్యూస్ :** ఏసుక్రీస్తు దయవల్ల అందరూ ప్రేమ శాంతి దయ కరుణ ప్రశాంతతతో కలిగి ఉండాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావు అన్నారు
శనివారం మండల కేంద్రంలోని కల్వరి సీయోను ప్రార్థన మందిరము నందు సుజాతనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని క్రిస్మస్ కానుకలను అందజేయడం జరిగిందన్నారు ప్రతి ఒక్కరు సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు పాస్టర్ పాల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు శాలువా కప్పి ఎమ్మెల్యే సాంబశివరావును ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు తాసిల్దార్ శిరీష ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు సిపిఐ మండల సంయుక్త కార్యదర్శి కుమారి హనుమంతరావు సిపిఐ మండల సహాయ కార్యదర్శి వేల్పుల భాస్కర్ సుజాత టౌన్ సెక్రటరీ చెరుకూరి రామారావు ఎంపీటీసీ బత్తుల మానస సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ విప్ కు శుభాకాంక్షలు తెలిపిన ? జెడ్పీ చైర్ పర్సన్, అదనపు కలెక్టర్లు...!






**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ - 23 (అక్షరం న్యూస్):** ప్రభుత్వ విప్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వేములవాడ శానసభ్యులు ఆది శ్రీనివాస్ కు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, అదనపు కలెక్టర్లు పి.గౌతమి, ఎన్.ఖీమ్యా నాయక్, జెడ్పీటీసీ లు, ఎంపీపీ లు, జిల్లా అధికారులు పూల మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాజన్న సిరిసిల్ల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన పి.గౌతమి కి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పూలమొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## క్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలి....

- డైరెక్టర్ బండారు నరేంద్ర
- ఎక్సెలెంట్ బాషా హై స్కూల్ లో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు




**భద్రాద్రికొత్తగూడెం,పినపాక, డిసెంబర్ 23, (అక్షరంన్యూస్):** పినపాక మండలం లోని బయ్యారం క్రాస్ రోడ్డు లో గల ఎక్సెలెంట్ బాషా హై స్కూల్ నందు శుక్రవారం సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బండారు నరేంద్ర మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 25 న ఈ పండగ ను వైభవంగా యావత్ ప్రపంచమంతా కూడా బాల యేసు జన్మదినాన్ని జరుపుకుంటారని తెలిపారు. ఏసుక్రీస్తు ఆఖరి రోజుల్లో తనను సిలువకు బంధించి ఏసు రక్తం చిందించేలా చిత్రవధ చేస్తుంటే ఏసుక్రీస్తు మాట్లాడుతూ ఓ తండ్రి వీరు ఏమి చేస్తున్నారో వీరికి తెలియదు తండ్రి వీరిని క్షమించు అన్నారు. తనను చంపుతున్నారని తెలిసి కూడా చిత్రవధ పడుతూ వారిని క్షమించు అన్న ఏసుక్రీస్తు మనసు ఎంత గొప్పదో వారు మానవ రూపంలో అవతరించిన దేవుడు అని ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు .అనంతరం ప్రిన్సిపాల్ సురేష్ మాట్లాడుతూ బాల యేసు జన్మ వృత్తాంతమును, బాల యేసు గొప్పతనాన్ని వివరించారు. అందరికీ సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సెలెంట్ గ్రూప్ అఫ్ చైర్మన్ ఎండీ యూసఫ్ షరీఫ్, డైరెక్టర్స్ ఎండీ ఖాదర్, ఎండీ యాకుబ్ షరీఫ్, ముక్కు నర్సారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ సురేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కెస్తవ సోదరులకు దుస్తులు పంపిణీ చేసిన బి ఎంపిపి జడ్పీటీసీ





**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ డిసెంబర్ 23(అక్షరం న్యూస్) :** గంగారం మండలం లోని క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని (కెస్తవ సోదరులకు రా(ష్ట ప్రభుత్వం అందిస్తున్న దుస్తులను మండల కేంద్రం శివారు రైతువేదిక లో శనివారం ఉదయం 10గంటలకు క్రిస్మస్ సోదరులకు గంగారం మండల (పజా పరిషత్తు అధ్యక్షురాలు సుర్ణపాక సరోజన జగ్గారావు జడ్పీటీసీ ఈసం రమ సురేష్ వైఎస్ ఎంపిపి ముడిగె వీరభద్ర చేతుల మీదుగా పంపిణీ చేశారు క్రిస్మస్ గంగారం కమిటీ అధ్యక్షులు పాస్టర్లు తెలిపారు శనివారం అక్షరం న్యూస్ తో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు పాస్టర్లు (కెస్తవ సోదరులు హాజరుకావాలని పిలుపు నిచ్చారు ఆర్థిక అసమానతలు లేకుండా అందరూ సమానస్థాయిలో పండుగను విజయవంతంగా జరుపుకోవాలన్న సంకల్పంతో ప్రభుత్వం చేస్తున్న బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాస్టర్లును కోరారు ఈకార్యక్రమంలో తహసీల్దార్ రాము డిప్యూటీ తహశీల్దార్ బి పద్మా వతి పాస్టర్లు గాందేర్ల నిత్యానంద్ తదితరులు పాల్గొన్నారు

## లారీ ఓనర్స్ యూనియన్ ప్రెసిడెంట్ గా ఎర్ర శ్రీనివాస్...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ - 23 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ లారీ ఓనర్స్ యూనియన్ అధ్యక్షునిగా ఎర్ర. శ్రీనివాస్, ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం గౌరవ అధ్యక్షునిగా భాశెట్టి రవీందర్,కార్యదర్శి గా నరాల రాజు, కోశాధికారి గా శ్రీకాంత్, ఉపాధ్యక్షులు గా తజోద్దీన్ ని ఎన్నుకున్నరు, ఈ కార్యక్రమం లో సభ్యులు సంటి శేఖర్, బండారి సాయి, సతీష్, తిప్పపురం శ్రీకాంత్, భూపాల్, కొప్పుల అంజయ్య,చందు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**హనుమకొండ/ పరకాల/ డిసెంబర్ 23,అక్షరం న్యూస్:** పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి శనివారం నడికూడ మండలం రాయపర్తి గ్రామానికి చెందినటువంటి కళ్యాణ లక్ష్మి చెక్కులు రాసమల్ల ప్రమీల ,కోరం రాణిలకు పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేయడం జరిగింది. అదేవిధంగా క్రిస్మస్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, రాయపర్తి గ్రామ ఎంపీటీసీ పర్ణం శ్రీలత మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

- విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి.

ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి డిసెంబర్ 23, అక్షరం న్యూస్:** క్రిస్టమస్ వేడుకల్లో భాగంగా శనివారం రోజున సెక్రెడ్ హార్ట్ హైస్కూల్ లో జరిగిన మేరి క్రిస్టమస్ వేడుకల్లో రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు పాల్గోన్నారు. ముందుగా స్కూల్ స్టాఫ్ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా ఆహ్వానం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ గారిని శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. స్కూల్ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ..విద్యార్థులు చిన్నతనంలోనే ఒక లక్ష్యం ఏర్పరుచుకొని, దాని సాధన కోసం నిర్విరామంగా కృషి చేయాలని, విద్యతో పాటు అన్ని క్రీడల్లో రాణించాలని అన్నారు.నేను పుట్టి పెరిగిన రామగుండం అంటేనే నాకొక ప్రత్యేకమైన ప్రేమ అని అన్నారు. మన ఈ రామగుండంను అన్ని రంగాల్లో అధికారికంగా అభివృద్ధిపరచాలనే సంకల్పంతో దాదాపుగా 25సంవత్సారాలుగా పోరాట ఫలితమే నేడు ఎమ్మెల్యేగా గెలుపొందడమని అదేవిధంగా విద్యార్థినీ, విద్యార్థులందరూ కష్టంతో కాకుండా, ఇష్టంతో చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆశిస్తున్నానని, ఈ స్కూల్ యందు ఎటువంటి సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకురావాలని, ఈ స్కూల్ యందు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం స్కూల్ సిబ్బందికి, విద్యార్థినీ విద్యార్థులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లు, %చీూఖ×% నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు. రామగుండం నియోజకవర్గం సోషల్ మీడియా.






# తెలుగు తల్లి ముద్దుబిడ్డ పివి నరసింహారావు

- బిఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షుడు డాక్టర్. మడికొండ శ్రీను.



**హనుమకొండ/ పరకాల/ డిసెంబర్ 23,అక్షరం న్యూస్:** భారత మాజీ ప్రధానమంత్రి, తెలంగాణ ముద్దు బిడ్డ, బహుబాషా కోవిధుడు స్వర్గీయ. పీవీ నరసింహారావు వర్ధంతిని పురస్కరించుకొని పరకాల మాజీ శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అమరధామంలో స్వర్గీయ. స్వర్గీయ. పీవీ నరసింహారావు చిత్రపటానికి బిఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్. మడికొండ శ్రీను మాట్లాడుతూ నిరంతర సంస్కరణశీలిగా భారత దేశ చరిత్రలో స్వర్గీయ. పీవీ నరసింహా రావు చిరస్థాయిగా నిలిచిపోతారని,ఆర్థిక, విద్య, భూపరిపాలన తదితర రంగాలలో పీవీ నరసింహా రావు ప్రవేశపెట్టిన, అమలు చేసిన సంస్కరణల ఫలితాన్ని నేడు భారతదేశం అనుభవి స్తున్నదని అభిప్రాయపడ్డారు.దేశం గర్వించదగ్గ వ్యక్తి పీవీ నరసింహారావు , కేంద్ర ప్రభుత్వం తెలుగువారిని పట్టించుకోవడం లేదన్నారు. తెలుగువారంటే కేంద్రంలో గౌరవం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో స్వర్గీయ. పీవీ నరసింహారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా పీవీ నరసింహా రావు భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి గౌరవించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మునిసిపల్ కౌన్సిలర్లు బండి రాణి సదానందం గౌడ్, మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్, ఎకు రాజు, నాయకులు బండి వెంకటేష్, అల్తాఫ్, రత్న శైలెందర్, ఏరుకొండ అవినాష్ గౌడ్, గుంటి రాజేందర్, బొజ్జం సాయి, కటంగూరి విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్త జన సంద్రాలతో ఆలయాలు...



**సూర్యాపేట/ నేరేడుచర్ల/డిసెంబర్ 23 (అక్షరం న్యూస్):** ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని మండలంలోని భక్తులతో పోటెత్తాయి. శనివారం తెల్లవారుజాము నుండి ఏకాదశి ప్రారంభం అవటంతో వనికించే చలిని సైతం లెక్కపెట్టకుండా తల స్నానాలు చేసి ఆలయాలకు చేరుకున్న భక్త మహాజనలు. నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో, నేరేడుచర్ల పట్టణంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లు చేశారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ ప్రధాన అర్చకులు అన్నం బొట్ల ఫణి కుమార్ శర్మ . కోరిన కోర్కెలు తీర్చాలని , అంతా శుభం కలగాలని భక్తిశ్రద్ధలతో భక్తులు కోరుకున్నారు.నేరేడు చర్ల పట్టణంలో శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయంలోఆలయానికి వచ్చిన భక్తులకుమధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శివయ్య శాస్త్రి మరిగంటి ఉపేంద్ర చార్యులు నల్లూరి శ్రీనివాసచార్యులు నల్లూరి తరుణ్ చార్యులు శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయం చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు విజయ దుర్గా దేవి ఆలయ చైర్మన్ కొనతం ఆదిరెడ్డి,చల్లా శ్రీలత రెడ్డి,కోదండ రామాలయ కమిటీ చైర్మన్ తాళ్లూరి లక్ష్మీనారాయణ,శివాలయ కమిటీ చైర్మన్ చెన్న బోయిన నవీన్ సభ్యులు దేవరశెట్టి నాగేశ్వరరావు గెల్లి యోగానందం గెల్లి లక్ష్మీ నరసింహారావు జూలూరు అశోక్ వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావు, మెట్టు వేణుగోపాల్ రెడ్డి,రాచకొండ శ్రీనివాసరావు, మా శెట్టి మోహన్ నటరాజ్ కట్టా వెంకటరెడ్డి, పుల్లయ్య గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చలనచిత్ర కళాకారుడికి చిరు సత్కారం






**సూర్యాపేట/నేరేడుచర్ల/డిసెంబర్ 23 (అక్షరం న్యూస్):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు సినీనటుడు "బలగం" సినిమాతో విశేష గుర్తింపు పొందిన, గరిడేపల్లిమండలం కుతుబ్ షాపురం ( అగ్రహారం) గ్రామవాసి గడమల్ల కర్తానందం ని, "నో బ్యాగ్ డే సందర్భంగా పాఠశాలకుశనివారం ఆహ్వానించి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన కర్తానందం కళలపట్ల ఆసక్తితో స్వయంకృషితో నటనలో పట్టుసాధించి నేడు సినీ మరియు టీవీ "జబర్దస్త్" ప్రోగ్రాం కళాకారుడుగా రాణిస్తూ గుర్తింపు సాధించడం ఈప్రాంత కళాకారులకు గర్వకారణమని అన్నారు కర్తానందం మాట్లాడుతూ పేదరికంలో మగ్గిన తను కళను ఉపాధిగా చేసుకుని జీవిస్తున్నానని పిల్లలను సైతం చదివించుకోగలిగానని బలగం సినిమాతో గుర్తింపు తెచ్చుకొని ప్రస్తుతం మంచి స్థితికి చేరానని కళలపట్ల విద్యార్థిని విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని చదువుల్లో రాణిస్తూ ఉన్నత స్థితికి చేరాలని కోరారు, ఈ సందర్భంగా వేదికపై బలగం సినిమా డైలాగులను చెప్తూ విద్యార్థులను ఉపాధ్యాయులను అలరించారు మరియు విద్యార్థులు సైతం అదే డైలాగులను చెప్పి కర్తనందం గారిని మురిపించారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మావతి సైదులు ప్రభాకర్ రెడ్డి మాధవి నరసింహారావు భవాని రవి కల్పన సరస్వతి పాల్గొన్నారు.

## సెయింట్ జాన్స్ హై స్కూల్లో క్రిస్మస్ వేడుకలు ఆకట్టుకున్నాయి

- యేసుక్రీస్తు జన్మదినంను నాటికతో ప్రదర్శన





**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్, డిసెంబరు23,(అక్షరం న్యూస్):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల గీతా భవన్ సమీపంలోని సెయింట్ జాన్స్ హైస్కూల్లో శనివారం క్రిస్మస్ పండుగ వేడుకలు ఎంతో చక్కగా నిర్వహించారు.ఆ పాఠశాల ఆవరణలో ఆ రోజు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పశువుల పాక సైతం ఏర్పాటు చేయడం జరిగింది.ఆ సందర్భంగా యేసుక్రీస్తు జన్మదినం యొక్క గొప్ప చరిత్రను ఆ పాఠశాల విద్యార్థులు నాటిక ద్వారా మంచిగా ప్రదర్శించారు.అలాగే ఆ స్కూల్ విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు,వివిధ వేషధారణలతో చేపట్టిన ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఆ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పొన్నాల సుమన్,పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థిని విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ చరిత్రలో వైకుంఠ ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న తొలి ఎమ్మెల్యే ఆది..!





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ – 23 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ చరిత్రలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి వైకుంఠ (ఉత్తర) ద్వారా దర్శనంలో పాల్గొని భక్తులతో పట్టణ ప్రజలతో ఆలయమంతట కలిసి తిరిగిన తొలి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్..గతంలో సిరిసిల్ల శాసనసభ్యులుగా ప్రస్తుత వేములవాడ శాసనసభ్యులుగా గెలిచిన ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా వైకుంఠ ఏకాదశి వేడుకల్లో పాల్గొనకపోవడం... ప్రస్తుత ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొనడంతో విశేషాన్ని సంతరించుకుంది. తదుపరి

**ప్రారంభోత్సవం..**

పట్టణం రెండో బైపాస్ రోడ్ లో నూతనంగా ఏర్పడినటువంటి గ్రీన్ బకెట్ బిర్యాని ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్. చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.

**పేద క్రైస్తవుల కోసమే క్రిస్మస్ కానుకలు..**

పేద క్రైస్తవులంతా క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం క్రిస్మస్ కానుకలను అందజేస్తున్నదని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ పట్టణంలోని



మహాలింగేశ్వర గార్డెన్స్ లో క్రిస్మస్ కానుకలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటిల్లిపాది సంతోషంగా క్రిస్మస్ పండుగను జరుపుకునేలా ప్రభుత్వం ఈ కానుకలను పంపిణీ చేస్తున్నదని తెలిపారు.

# అన్ని అడ్డంకులను అధిగమించి లక్ష్యాన్ని చేరుకోవాలి







**- కె రవీంద్ర ధీర మోటివేషనల్ స్పీకర్ అండ్ ట్రైనర్**

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్23/అక్షరం న్యూస్:** మండల పరిధిలో అన్ని అడ్డంకులను అధిగమించి లక్ష్యాన్ని చేరుకోవాలి కె రవీంద్ర ధీర మోటివేషనల్ స్పీకర్ అండ్ ట్రైనర్. అయిజ మండల కేంద్రంలోని జడ్పీ. హెచ్.ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు జీవితంలో ఎదురయ్యే ఆటంకులు ఎదుర్కొంటూ తమ జీవిత లక్ష్యాన్ని చేరుకోవాలి.

ముఖ్యంగా భవిష్యత్తులో అమ్మాయిలకు ఉజ్వల భవిష్యత్తు కలదని, ఇప్పటినుంచి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని వాటికోసం ఒక ప్రణాళిక వేసుకొని చేరుకోవాలని అలాగే విద్యార్థులకు ఏ విధంగా చదువుకోవాలో పరీక్షలను ఎలా ఎదుర్కోవాలి. అనే అంశాలపై ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ హెడ్మాస్టర్ బేబీ కళా ఉపాధ్యాయులు భీమేష్ మరియు అనూష,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గీతా జయంతి వేడుకలు జరుపుకున్న శ్రీ సరస్వతి శిశు మందిర్...!

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ – 23 (అక్షరం న్యూస్):** శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వేములవాడలో గీతా జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో విద్యార్థులకు భగవద్గీత శ్లోకాల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకృష్ణుని మరియు అర్జునుడి వేషధారణలో చిన్నారులు చెప్పిన గీతా సారం అందర్నీ ఆకట్టుకుంది కాగా ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన సరస్వతి విద్యాపీఠం ప్రాంత అకాడమిక్ ఇంచార్జ్ కృష్ణమాచార్యులు. మాట్లాడుతూ భగవద్గీత స్వయంగా భగవంతునిచే గానం చేయబడిందని, ఒక పుస్తకమునకు పుట్టినరోజు జరపడం అనేది కేవలం భగవద్గీతకు మాత్రమే దక్కుతుందని,భగవద్గీత మొత్తం 18 అధ్యాయాలు 701 శ్లోకాలతో రూపొందిందని, ఇందులో 1ఒకటి నుండి ఆరు అధ్యాయాలు కర్మ గురించి, ఏడు నుండి 12 అధ్యాయాలు భక్తి గురించి, 13 నుండి 18 అధ్యాయాలు జ్ఞానం గురించి తెలుపుతాయని, ఇలా వ్యక్తి యొక్క వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే అన్ని అంశాలు ఈ గ్రంథంలో ఉన్నాయి కాబట్టి భగవద్గీత ఒక మత గ్రంథం గా కాకుండా సర్వ మానవాళికి సమస్యలను ఎదురించుటకు ,ధైర్యాన్ని నెలకొల్పుటకు ఉపయోగపడే వ్యక్తిత్వ వికాస గ్రంథంగా గుర్తించబడిందని, అందుకే స్వామి వివేకానందుడి నుండి మొదలు




నేటి అబ్దుల్ కలాం వరకు ఈ భగవద్గీతను తమ జీవితాలలో ఆచరించి ఉన్నత స్థాయికి ఎదిగారని ,అలాగే మీరందరూ కూడా భగవద్గీతను చదివి మీ జీవితాలలో ఆచరించి మీ జీవితాలను కూడా ఉన్నతంగాతీర్చిదిద్దుకోవాలని వారు విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.

కాగా ఈ కార్యక్రమంలో ప్రాంత సంస్కృతి భోద పరియోజన ప్రముఖ్ కాశీ విశ్వనాథం ఆచార్యులు, పాఠశాల కార్యదర్శులు గర్శకుర్తి వెంకటేశ్వర్లు మోటూరు మధు ఉపాధ్యక్షులు గంప రమేష్ మరియు ఆచార్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని పాఠశాల ప్రధానాచార్యులు చిలుక గట్టు తెలిపారు.

# విద్యాభివృద్ధిలో సాంకేతిక రంగ పాత్ర కీలకం

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్23/అక్షరం న్యూస్:** మండల పరిధిలో విద్యాభివృద్ధిలో సాంకేతిక రంగ పాత్ర కీలకం. జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐటి టెక్నాలజీ రంగం లో భాగంగా శరత్ కుమార్ పట్టారు ప్రస్తుతం మైసూర్ లోని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ హెడ్ పేటెంట్ సెల్ గా పనిచేస్తున్నారు. సీఐపీఏఎం ఉద్యోగ భవన్ న్యూఢిల్లీలో అసిస్టెంట్ మేనేజర్ గా సేవలందించడం,మొదలగు ఎన్నో సాంకేతిక అగ్రి, బిజినెస్ ను సులభతరం చేయడం జరిగింది. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సాంకేతిక రంగంలో అభివృద్ధి సాధించడం కోసం విద్యా ఉద్యోగరీత్యా విద్యార్థులు తెలుసుకోవాల్సిన అనేక అంశాలను విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. దేశ భవిష్యత్తు విద్యార్థి విద్యార్థిని విద్య ఉద్యోగరీత్యా ఆధారపడి ఉందని తప్పకుండా యువత సాంకేతిక రంగంలో ముందుండాలని దీని ఆవశ్యకత చాలా ప్రాముఖ్యమని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి శశిధర్ రెడ్డి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.ఎస్.డి రాజు, అధ్యాపకులు సి.రాజగోపాల్ శ్యాంసుందర్,రంగస్వామి, శ్రీజ ,భరత్,అంజి, శేఖర్, గోపాల్, రమేష్, మోహన్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు




# ఎన్టీపీసీ పాఠశాలల్లోముందస్తు క్రిస్మస్ వేడుకలు

**జ్యోతి నగర్ డిసెంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** స్థానిక విశ్వభారతి, నవోదయ, సెయింట్ జోసెఫ్ పాఠశాలల్లో క్రైస్తవుల ముఖ్య పండుగ అయినటువంటి క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని శనివారం ముందస్తు వేడుకలు నిర్వహించారు. సాంప్రదాయానికి మారుపేరుగా ఉన్నటువంటి విశ్వ భారతి విద్యా సంస్థలలో అన్ని పండుగలతో పాటు ఈరోజు క్రిస్మస్ పండుగ కూడా ముందస్తుగా చేశారు. ఈ పండుగ ఈ కార్యక్రమంలో ఏసుక్రీస్తు యొక్క పూర్తి బయోగ్రఫీని కళ్ళకు కనిపించినట్లుగా టీచర్ల సహకారంతో విద్యార్థులతో చేపించారు, ఈ కార్యక్రమంలో క్రైస్తవుల పాటలు క్రైస్తవ మతానికి సంబంధించి కొన్ని నాటికలు అద్భుతంగా ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ బందారపు తిరుపతి గౌడ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ అభినందించారు.




## బి వైకుంఠ ఏకాదశి పర్వదినాన పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు

- ఎమ్మెల్యే విజయరమణరావు



**పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 23 అక్షరం న్యూస్:** వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా పెద్దపల్లి మండలంలోని కల్వల క్యాంప్ కార్యాలయంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి... పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోని అలాగే ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కరించండి : ఏఐటీయూసీ

-(ఎమ్మెల్యే కూనంనేని కి వినతిపత్రం అందించిన ఆటో డ్రైవర్లు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /డిసెంబర్ 23 సుజాతనగర్ మండలం అక్షరం న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం తీసుకువచ్చిన ఆర్టీసీ ఉచిత ప్రయాణం ద్వారా ఆటో డ్రైవర్లకు ఉపాధి లేకుండా పోయిందని శనివారం నాడు సుజాతనగర్లో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకి ఆటో వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ మండల సమితి ఆధ్వర్యంలో సమస్యల వినతి పత్రాన్ని అందజేశారు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా కి కూడా తమ సమస్యల గోడునువిన్నవించుకున్నారు,పార్టీ పరంగా తమ విన్నపాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరిన డ్రైవర్లు పెరిగిన నిత్యవసరాలు డీజిల్ పెట్రోల్ ఇన్సూరెన్స్ ధరలు ఇంటి అద్దె పిల్లల చదువులు, విడిభాగాల రేట్లు ఫైనాన్స్ వేధింపులు ఇంకా అనేక ఆర్థిక ఇబ్బందులలో సతమతమవుతున్న డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ప్రయాణంగొడ్డలిపెట్టుగా మారిందని ఈ పథకానికి తాము వ్యతిరేకం కాదని ఆటో డ్రైవర్ల ఆర్థిక స్థితిగతులు కూడా రాష్ట్ర ప్రభుత్వం గమనించాలని ఆటో డ్రైవర్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 12,000 ప్రకటించిందని దానితోపాటు ప్రతి సంవత్సరం ప్రతి ఆటోకు ఇన్సూరెన్స్ గవర్నమెంట్ చెల్లించాలని లైసెన్స్ కలిగిన ప్రతి డ్రైవర్ కి నెలకు 4000 పెన్షన్ సదుపాయ కల్పించాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వ బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలతో నూతన ఆటోలు మంజూరు చేయాలని ఇంటి స్థలం తో పాటు ఇంటి నిర్మాణం కోసం ఆరు లక్షల రూపాయలు చెల్లించాలని డిజిల్ పెట్రోల్ జిఎస్టి పరిధిలోకి తేవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు ,ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య మండల కార్యదర్శి భూక్య దసురు సంయుక్త కార్యదర్శి కోమారి హనుమంతరావు, మండల సహాయ కార్యదర్శి వేల్పుల భాస్కర్ తాళ్లూరి పాపారావు, తాళ్లూరి ధర్మారావు ఆటో యూనియన్ నాయకులు దొడ్డ వెంకన్న, ముక్కెర మురళి కోమారి కృష్ణ హరినాధం ప్రసాద్ గడ్డం రాజేందర్ వీర్ల దేంగే భూక్య శ్రీనివాస్వాసిరెడ్డి మురళి మధుసాంబశివరావు తదితరులు పాల్గొన్నారు

## వైకుంఠ ఏకాదశి పూజలో పాల్గొన్న అలంపూర్ ఏమ్మెల్యే విజయుడు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్23/అక్షరం న్యూస్:** మండల పరిధిలో శనివారం అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండలం ఉత్తనూరు గ్రామంలో వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీశ్రీశ్రీ ధన్వంతరి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వారంలో దర్శనం దర్శించుకున్నారు. శ్రీశ్రీశ్రీ ధన్వంతరి వేంకటేశ్వర స్వామి ని దర్శించుకున్నారు వైకుంఠ ఏకాదశి పూజలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ పూజారి ఎమ్మెల్యే ని ఆశీర్వదించారు. తదనంతరం ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. అనంతరం ఐజ పట్టణంలో శ్రీశ్రీశ్రీ స్వయంభు కట్టకింద తిమ్మప్ప స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు ఆహ్వానించి పూజా కార్యక్రమాలు చేపట్టారు అనంతరం ఎమ్మెల్యే విజయుడు ను సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి చాడ పరామర్శ..



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 23 (అక్షరం న్యూస్):**(ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మంచాల రమాదేవి ని శనివారం రోజు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి పరామర్శించారు. భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి వచ్చిన చాడ వెంకటరెడ్డి, రమాదేవి ని పరామర్శించి తన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాలుగా తాము అండగా ఉంటామని రమాదేవి కి అభయమిచ్చారు. త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. ఇందులో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, బోయిని అశోక్, గూడెం లక్ష్మి తదితరులు ఉన్నారు.

## కోటి పుణ్యాలకు సాటి ఒక ముక్కోటి ఏకాదశి



**పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 23/అక్షరం న్యూస్ :** పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామం లోని శ్రీ నాగలింగేశ్వర ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక సుప్రభాత సేవ, అభిషేకాలు నిర్వహించారు. బత్తుల లింగయ్య దంపతులు కొత్తపల్లి గ్రామస్తులు శ్రీ నాగలింగేశ్వర ఆలయానికి పాలిచ్చే ఆవు దూడను అప్పగించారు. రోజు పశుగ్రాసానికి భక్తుల సహాయ సహకారం ఉండాలని కోరారు. ఆలయ పూజారి మాట్లాడుతూ ఈరోజు సూర్యుడు ఉత్తరానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశిగా పిలుస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలే దేశానికి వెన్నుముక



- రైతులను సన్మానించిన సర్పంచ్ మల్లేష్

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), డిసెంబర్ 23:** తల్లి దండ్రులు జన్మనిచ్చినా దేవుళ్ళు, గురువులే మన బతుకు నేర్పినా దీపాలు, సైనికులు దేశ రక్షణ మూలస్థంభాలు, కడుపు నింపేటి రైతులే దేశ వెన్నెముకలు అని అట్టి రైతులను రక్షించుకుందామని వెల్ది గ్రామ సర్పంచ్ కొయ్యడ మల్లేష్ అన్నారు. శనివారం రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా చౌదరి చరణ్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరంసర్పంచ్ కొయ్యడ మల్లేష్ మాట్లాడుతూ దేశ దివంగత ప్రధాని చౌదరి చరణ్ సింగ్ చేసిన అనేక ఉద్యమాల వల్ల జమీందారీ చట్టం రద్దై, కౌలుదారీ చట్టం అమలులోకి వచ్చిందని అన్నారు. రైతులకు బ్యాంక్ ఋణాలు అందించే విధానము ప్రవేశపెట్టబడిందని అన్నారు. రైతుల గురించి, వ్యవసాయరంగం గురించి అంతగా ఆలోచించి, వారి సమస్యల పరిష్కారానికి కృషిచేసిన చరణ్ సింగ్ సేవలకు గుర్తుగా ప్రభుత్వము చరణ్ సింగ్ జన్మదినోత్సవాన్ని జాతీయ రైతు దినోత్సవంగా ప్రకటించిందని గుర్తు చేశారు. బంగాలాలు ఎన్ని ఉన్న, బంగారం ఎంత ఉన్న, వేదాలు చదివినా.. హెూదాలు పెరిగినా కడుపులో జీవుడాకలి కేక వేయగనె ఐదేళ్లు నోట్లోకి పోవుటకు రైతే మూలం అని అన్నారు. రైతన్న రేయి పగలనక రెక్కలను ముక్కలు చేసి పండించినట్టి ధాన్యపు రాశులన్నిటితో భూమండలాన కోట్లాది కడుపులు నింపుతున్న రైతన్న అలుపెరుగని శ్రామిక జీవి అని అభివర్ణించారు. బీడు భూముల్ల రత్న రాశులను పండించినా గొప్పలే చెప్పుకోనట్టి నిస్వార్థ జీవి రైతు అని అన్నారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతను ప్రతీ ఒక్కరు గౌరవించాలనీ అన్నారు. రైతే రాజు కావాలనీ, వ్యవసాయం పండుగ కావాలనీ, సిరిసంపదలు పెరగాలనీ, క్రూరనియంతల ఉక్కు సంకెళ్ల తెంచాలనీ, పుడమి తల్లి ఆశీస్సులతో మళ్ళీ రైతే రాజు కావాలనీ, రైతులందరికీ జాతీయ రైతుల దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం గ్రామంలోని 70 మంది రైతులను ఘనంగా శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ సింగిరెడ్డి తిరుమల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సాయి, వార్డు సభ్యులు దర్శనాల రవి, జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నూనెముంతల యాకస్వామి, రైతులు గొనె సుధాకర్ రెడ్డి, అరెల్ల మురళి, దున్నపోతుల సత్తయ్య, పెద్దగోని యాదగిరి, పెంతల బుచ్చి రెడ్డి, సుధాకర్, నక్కల ఆశయ్య, రాసమల్ల మహాత్మ, నీలం రామాంజనేయులు, కొయ్యడ యాదగిరి, తాడూరి రమేష్, పెండ్లి ప్రతాప్ రెడ్డి, ఆరెళ్ల సత్తయ్య, దాచెపల్లి లక్ష్మీనారాయణ, కొయ్యడ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# పీ వీ జీవితం భవిష్యత్తు తరానికి ఆదర్శం..



- భూ సంస్కరణల చట్టంతో పేదలకు న్యాయం చేసిన మహెూన్నతుడు
- బహుభాషా కోవిదునికి ఘన నివాళి
- పీ వీ సంస్మరణ సభకు హాజరైన మంత్రి పొన్నం

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 23 (అక్షరం న్యూస్):** పీ వీ జీవితం భవిష్యత్తు తరానికి ఆదర్శమని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో శనివారం పీవీ నరసింహారావు 19వ వర్ధంతి సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభకు మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని పీ వీ నరసింహారావు కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో జిల్లాల పునర్విభజన జరిగే సందర్భంలో చరిత్రకారులు, తెలంగాణ పోరాట యోధులకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని సీఎం రేవంత్ రెడ్డి సలహాలతో మహానుభావుడు పీవీ నరసింహారావు పేరుతో జిల్లా ఏర్పాటు డిమాండ్ మేధావుల వాదన పై చర్చలు జరుపుతామని అన్నారు. సిద్దిపేట నుండి ఎల్కతుర్తికి నిర్మాణం జరుగుతున్న హైవేకు పీ వీ పేరును పెట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. పీ వీ నరసింహారావు దేశ ప్రధానిగా ఉన్న సమయంలో అప్పటి కేంద్ర మంత్రి జీ. వెంకటస్వామి నేతృత్వంలో రూ. 30 వేల కోట్లతో గ్రామీణ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామీణ ప్రాంత అభివృద్ధి శాఖను పటిష్ట పరిచిన ఘనత పీవీకే దక్కుతుందన్నారు. పీ వీ శత జయంతి ఉత్సవాల్లో ప్రకటించిన విధంగా గత ప్రభుత్వంలో రూ. 11 కోట్లతో నిర్మితమవుతున్న పీవీ స్మృతి వనానికి సంబంధించి మిగిలిన పనులకై నివేదిక ఏర్పాటు చేసి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే సంకల్పంతో దేశవ్యాప్తంగా నవోదయ స్కూల్ లను ఏర్పాటు చేసిన ఘనత పీ వీ దే అన్నారు. పేదలకు న్యాయం జరగాలంటే భూ సంస్కరణ జరగాల్సిందేనని, భూ సంస్కరణల చట్టాన్ని తీసుకువచ్చి నిరుపేదలకు భూములు పంచి దున్నేవాడికే భూమి హక్కు కల్పించాలనే గొప్ప నిర్ణయాన్ని తీసుకున్నారన్నారు. దేశం గర్వించదగ్గ మహనీయుల సేవలను ఇప్పటి తరానికి పాఠ్యపుస్తకాల్లో, దృశ్య రూపాల్లో చరిత్రను సజీవంగా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ పీవీ నరసింహారావు మేధావి, బుద్ధిశీలి, బహుభాషా కోవిదుడు అని కొనియాడారు.మారు మూల ప్రాంతం నుండి ఢిల్లీ దాకా ఎదిగి మంత్రి, ముఖ్య మంత్రి, ప్రధాని స్థాయిలో ఎదిగిన మహెూన్నత వ్యక్తి పీవీ నరసింహారావు అని అన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టి తన సొంత భూమిని పేదలకు పంచి, భూ సంస్కరణల చట్టాన్ని తనతోనే మొదలుపెట్టిన మహనీయుడని అన్నారు. పీ వీ ని ఆదర్శంగా తీసుకొని నూతన ఆర్థిక విధానాలు ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, అడిషనల్ కలెక్టర్ మహేందర్, ఏసీపీ డేవిడ్ రాజు, రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ, కాంగ్రెస్ నాయకురాలు కర్ణకంటి మంజులరెడ్డి, ఎంపీపీ జక్కుల అనిత, సర్పంచ్ ఆలూరి రజిత, గ్రామ శాఖ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య, కొలువురి రాజు, ఆదరి రవీందర్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గజ్జల సురేష్, కాంగ్రెస్ నాయకులు పచ్చునూరి కరుణాకర్, గుడికందుల రాజు, చిట్కూరి అనిల్, మాడుగుల చింటూ తదితరులు పాల్గొన్నారు.



## యాజమాన్యానికి వ్యతిరేకంగా పోరాడేదే కార్మిక సంఘం

- ప్రభుత్వ విధానాలను ప్రశ్నించేదే నిజమైన ట్రేడ్ యూనియన్.
- ఏఐటియుసి నాయకుల ఉద్బోధ.







**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 23/అక్షరం న్యూస్:** యాజమాన్యానికి వ్యతిరేకంగా పోరాడేదే కార్మిక సంఘం ఐతే ప్రభుత్వ విధానాలను ప్రశ్నించేదే నిజమైన ట్రేడ్ యూనియన్ అని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల రాజు,ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు. శనివారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికే 2.ఇంక్లయిన్ లో జరిగిన గేట్ మీటింగ్ లో వారు పాల్గొని మాట్లాడుతూ పాలక ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ యాజమాన్యానికి వ్యతిరేకంగా పోరాడేదే నిజమైన కార్మిక సంఘమని, అలాంటి చరిత్ర కలిగిందె ఏఐటియుసి అని వారు పేర్కొన్నారు. కేవలం అధికార పార్టీ ని, అధికారులను నమ్ముకుని పని చేయడమంటే ట్రేడ్ యూనియన్ పద్ధతులకు వ్యతిరేకమని, అది పైరవీల పోకడలకు తార్కాణమని వారన్నారు.దేశంలో ఏనాడో పుట్టిన ఏఐటియుసి ఈనాటికీ పటిష్టంగా నిలబడి కొనసాగుతున్నదని,అందుకు కార్మిక వర్గం ఆదరాభి మానాలే కారణమణి వారన్నారు.కార్మికుల సంరక్షణ, సంక్షేమం కోసం 44 చట్టాలను సాధించుకుంటె, పెట్టుబడి దారీ అనుకూల పాలక వర్గాలు వాటిని రూపుమాపే ప్రయత్నాలు చేస్తున్నారని వారు విమర్శించారు.వారిని అడ్డుకోవాలంటె ఆరితేరిన,అనుభవమున్న ఏఐటియుసి వెనుక శ్రమజీవులు అంతా సమీకృతం కావాలని వారు పిలుపునిచ్చారు. సింగరేణి లో ఏఐటియుసి గెలిస్తే గని కార్మికులకు నీడగా,దేశవ్యాప్త కార్మికోద్యమాలకు సహాయకారిగా ఉంటుందని వారు పేర్కొన్నారు.గని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి రాష్ట్ర సమితి అండదండగా ఉంటుందని వారు ప్రకటించారు.డిసెంబర్ 27 న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో నక్షత్రం గుర్తుపై ఓటు వేసి ఏఐటియుసి ని గెలిపించాలని వారు కార్మికులను కోరారు.ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు రంగు శ్రీనివాస్,మాదన మహేష్,ఎస్ వెంకట్ రెడ్డి,బోగ సతీష్ బాబు,సోహేల్,దొంత సాయన్న,గండి ప్రసాద్,పర్లపెల్లి రామస్వామి,కన్నం లక్ష్మి నారాయణ,గౌతం గోవర్ధన్, నాగేందర్,పోన్నాల వెంకటయ్య,మాటూరి యాదయ్య, గుడాల శ్రీదర్,చీకటి అంజయ్య,బి.సమ్మయ్య, ఏ.వి.ఎస్ ప్రకాశ్,పెరుమాండ్ల రమేష్ గౌడ్,బుర్ర భాస్కర్ గంగారపు చంద్రయ్య,సిర్ర మైసయ్య,పడాల కనకరాజు, బూడిద మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

**జిడికే టూ ఇంక్లైన్ నుంచి ఏఐటియుసి లో చేరిన కార్మికులు**

గేట్ మీటింగ్ అనంతరం జిడికే టూ ఇంక్లైన్ లో పని చేస్తున్న దాదాపు 50 మంది కార్మికులు ఏఐటియుసి లో చేరగా వారికి నాయకులు కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. చేరిన వారిలో సిఐటియు పిట్ సహాయ కార్యదర్శి కుడుదుల సతీష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- ఆర్.జి 1 ఏరియాలో ఘనంగా సింగరేణి ఆవిర్భవ దినోత్సవ వేడుకలు 2023.
- గాలిలోకి బెలూన్లను వదిలి ఆవిర్భావ దినోత్సవాలను ప్రారంభించిన జిఎం





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 23/అక్షరం న్యూస్:** ఆర్.జి.1 ఏరియా జియం చింతల శ్రీనివాస్

సింగరేణి ఆవిర్భవ దినోత్సవ వేడుకలు 2023 సందర్భంగా శనివారం జియం కార్యాలయం లో జవహార్ లాల్ నెహ్రు స్టేడియంలో అంగరంగవైభవంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ఆర్.జి.1 ఏరియా జియం చింతల శ్రీనివాస్ ముఖ్య అతిదిగా హాజరై సింగరేణి పతాక ఆవిష్కరణ చేసి,బెలూన్లను గాలిలోకి ఎగుర వేశారు.తదనంతరం వివిద డిపార్ట్ మెంట్లు, సేవా సమితి సభ్యులచే ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాళ్ళను,ఫుడ్ కోర్టులను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఆర్జీ-1 ఏరియాలో పనిచేస్తున్న సింగరేణియులకు, సూపర్ వైజర్లకు,అధికారులకు,యూనియన్ ప్రతినిధులకు,సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజలకు, పురజనులకు,వారి కుటుంబ సభ్యులందరికి సింగరేణి ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉత్పత్తి ఉత్పాదకతను పెంచడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,పట్టుదల,అంకితభావం,క్రమశిక్షణతో పనిచేస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని, ప్రమాదాలు లేని సింగరేణిగా తీర్చిదిద్దాలని,తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ సంస్థల్లో సింగరేణి సంస్థ అగ్రగామిగా నిలవడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.ఉత్పత్తి లో సింగరేణి లో ఆర్ జి 1 ఏరియా మొదటి స్థానం వచ్చుటకు అందరి సమిష్టి కృషి వుందని,మును ముందు కూడా నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాదించాలని,రక్షణ పట్ల ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఉత్పత్తి చేయాలని అన్నారు.జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో కన్నుల పండుగగా సింగరేణి ఆవిర్భవ దినోత్సవ వేడుకలు జరుపుకొంటున్నామని,కన్నుల పండుగగా పలు కల్చరల్ ప్రోగ్రాం నిర్వహించటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం సేఫ్టి ఆర్.జి రీజియన్ సాంబయ్య, జిఎం క్వాలిటి ఆర్.జి రీజియన్ కె .వి.రావు,ఎస్.ఓ.టు జీఎం ఎం.రామ్ మోహన్, ఏజీఎం పర్సనల్ లక్ష్మి నారాయణ,ఏజీఎం ఈ అండ్ ఎం రాంమూర్తి,పిఒ చంద్ర శేఖర్,ఏజీఎం ఐఈడి ఆంజనేయులు,డీజీఎం ఫైనాన్స్ శ్రీమతి ఎస్.ధనలక్ష్మి బాయి,డీజీఎం సివిల్ నాగేశ్వర్ రావు,డివైసిఎంఓ కిరణ్ రాజ్ కుమార్,ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్,డీజీఎం ఏరియా వర్క్ షాప్ మదన్ మోహన్,బాల సుబ్రమణ్యం,అబిలాష్,పర్చేస్ అధికారి శ్రీనివాస్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరా రెడ్డి, పర్సనల్ మేనేజర్ కిరణ్ కుమార్, సీనియర్ పిఓ లు బంగారు సారంగ పాణి,శ్రావణ్,నరేన్ చక్రవర్తి అన్ని గనుల డిపార్ట్ మెంట్ల ఉన్నతాధికారులు,మేనేజర్లు తదితరులు పాల్గోన్నారు.

## రసమయి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ శ్రేణులు....



**కరీంనగర్, తిమ్మాపూర్ డిసెంబర్ 23 (అక్షరం న్యూస్):** మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తిమ్మాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మొరపల్లి రమణారెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ శ్రేణులు.ఈ సందర్భంగా మొరపల్లి రమణా రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వెంటనే బేశరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే మానకొండూర్ నియోజకవర్గం నుంచి రసమయిని ప్రజలు తరిమికొట్టారని, ఎమ్మెల్యే కవ్వంపల్లి పై పిచ్చి కూతలు కూస్తే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఊరికిచ్చి తరిమికొడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎంపీ ఎలక్షన్ వరకే మానకొండూర్ నియోజకవర్గంలో వుంటారాని, డబ్బులు దండుకొని పరారీ అవతారని అన్నారు.తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు గ్యారంటీలను అమలుచేసిందని, ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వసతులు కల్పించండి..

- మంత్రి పొన్నం కు కెజిబివి అధ్యాపక బృందం వినతి



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 23 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మౌళిక వసతులు కల్పించాలని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, అధ్యాపకుల బృందం రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతిపత్రం అందజేశారు. శనివారం మండలంలోని వంగర గ్రామానికి విచ్చేసిన మంత్రిని కలిసి పాఠశాల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ ఆదనపు తరగతి గదులు, మరుగుదొడ్ల పెంపు, విద్యార్థులు చదువుకోవడం కోసం ప్రత్యేక గదులు, మంచి నీటికి శాశ్వత పరిష్కారం, దోమలు రాకుండా జాలి తలుపులు బిగించాలని విన్నవించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కాలేజీ అధ్యాపక బృందం పి.జ్యోతి, ఇ. శ్రీదేవి, ఎం.శారదా, ఆర్. శ్రావణి, బి. కవిత, బి. అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కేపిలోని ఆల్ఫోన్సా హైస్కూల్లో చూడచక్కగా క్రిస్మస్ వేడుకలు

- చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి



**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,డిసెంబరు23,(అక్షరం న్యూస్) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల సూపర్ బజార్ చౌరస్తా ప్రాంతంలోని బ్లెస్సడ్ ఆల్ఫోన్సా కాన్వెంట్ హై స్కూల్లో ముందస్తుగా మేరి క్రిస్టమస్ పండుగ వేడుకలు శనివారం చూడచక్కగా నిర్వహించారు.ఆ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రెవ.సిస్టర్ జీనా,సిస్టర్ హెడ్ సిస్టర్ రెవ.సిస్టర్ బెస్సి మాట్లాడుతూ..ఆ యేసుక్రీస్తు ప్రభువు అందర్నీ చల్లంగా చూడాలని ఆశీర్వదించాలని ప్రార్థించారు.దాంతో అందరికీ ముందస్తుగా క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు.ఆ తరుణంలో సంబంధిత పాఠశాల విద్యార్థులు చేపట్టిన దేవుని యొక్క మంచి సాంస్కృతిక కార్యక్రమాలు ఆ ప్రోగ్రాంకి విచ్చేసిన ప్రతి ఒక్కరిని అలరించాయి.ఆ కార్యక్రమంలో ఆల్ఫోన్సా హై స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ రెవ.జీనా రోస్,హెడ్ సిస్టర్ రెవ.సిస్టర్ బెస్సి,పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


## ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు



**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ డిసెంబర్ 23 (అక్షరం న్యూస్):** ముక్కోటి ఏకాదశి సందర్భంగా పలు దేవాలయాల్లో భక్తులు ఉదయము నాలుగు గంటల నుండి 10 గంటల వరకు భక్తులు బారులు తీరారు. సిరిసిల్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, పెద్ద బజార్ హనుమాన్ దేవాలయం, శివనగర్ శివాలయం, మున్సిపల్ సమీపంలోని విశ్వనాథ ఆలయం, పలు దేవాలయాల్లో భక్తులతో కిటకిటలాడాయి భక్తులు నామస్మరణ చేస్తూ తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, పాలకవర్గాలు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాటు చేశారు.

## రామాలయానికి చేరిన అయోధ్య అక్షింతలు

- ఇంటింటికి అయోధ్య రాముని పవిత్ర అక్షింతలు



**లిగంభీరావుపేట డిసెంబర్ 23(అక్షరం న్యూస్):** అయోధ్య శ్రీరాముని పవిత్ర అక్షతలు గంభీరావుపేట రామాలయానికి చేరుకున్నాయి.శ్రీ మహంకాళి దేవి ఆలయం నుంచి భక్తుల శ్రీరామ నామ స్మరణ నడుమ భాజ భజంత్రీలతో గ్రామములోని పురవీధుల గుండా ఊరేగింపుగా రామాలయానికి తీసుకొచ్చారు.అక్షింతలను రామలయంలో భద్రపరిచి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.జనవరి 1నుండి అక్షింతలను అన్ని గ్రామాలకు పంపిణి చేసి ప్రతి ఇంటికి అయోధ్య రాముని పవిత్ర అక్షింతలు అందజేయనున్నారు.